## ముక్కంటి చెంత.. ముక్కోటి వేడుకలు



8 లో..

సూర్య వేములవాడ

కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 24 డిసెంబర్ 2023 11పేజీలు

# మళ్ళీ విస్తరిస్తున్న కరోనా...



- కరోనా కల్లోలానికి... జాగ్రత్తలే సుఖాంతం
- జాగ్రత్తలు పాటించకపోతే భారీ మూల్యం
- సామాజిక బాధ్యతతోనే కట్టడి



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ రాష్ట్రంతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాలలో కరోనా వైరస్ మళ్ళీ చాప కింద నీరుల విస్తరిస్తుంది. కరోనా వైరస్ పోయిందన్న భావన ప్రజల్లో ఉండడంతో గత రెండేళ్ల నుండి మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించకపోవడం, తదితర కోవిడ్ జాగ్రత్తలను విస్మరిస్తున్నారు. గత కొన్ని రోజులుగా పక్క రాష్ట్రాలు మహారాష్ట్ర, కేరళ, గోవా తదితర రాష్ట్రాల్లో కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి.

### చిన్నారుల సైతం విడిచిపెట్టడం లేదు..

ప్రస్తుత వైరస్ జెఎన్ 1 వేరియంట్ చాప కింద నీరులా వ్యాప్తి చెందుతూ ఇప్పటివరకు పెద్దలనే ఇబ్బంది పెట్టిన కరోనా ఇప్పుడు పిల్లలను సైతం విడిచిపెట్టడం లేదు. రెండు నెలల పసిపాపతోపాటు 14 నెలల చిన్నారినీ సైతం ప్రభావితం చేసి రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ప్రతిరోజు వందలాది కరోనా కేసులు నమోదవుతున్న విషయము ప్రసార మాధ్యమాల్లో, వార్త కథనాల్లో వచ్చినప్పటికీ ప్రజలు పట్టించుకోక పోవడంతో మన రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కరోనా ఉధృతి మళ్లీ పెరుగుతుంది. కరోనా సోకిన కోవిడ్ పరీక్షలు చేయించుకొని మందులు వాడుతూ ఇంటి వద్దనే ఉంటున్నారు. దీంతో ప్రజల్లో (మిగతా 2లో)



# వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్య ధర్మపురి:**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాముననే అర్చకులు శ్రీ లక్ష్మీ సమేత యోగ, ఉగ్ర నరసింహ, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల మూల విరాట్ లకు విశేష క్షీరాభిషేకములు, నివేదన, మంత్రపుష్పము, ఇత్యాధి కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయత్ పూర్వం నాలుగు గంటలకు (మిగతా 2లో)







### వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారం

# దర్శనంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య చిగురు మామిడి**

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో శ్రీ కోర మీసాల లక్ష్మీనరసింహ వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారము ఉత్తర ద్వారము ద్వారా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మంత్రికి స్వాగతం పలికారు.మంత్రి పొన్నం మాట్లాడుతూ గత ప్రభుత్వము 10 ఏళ్ల పాలనలో ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ధి పొందక పింఛన్లు రాక ఉద్యోగాలు లేక కష్టాలు పడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు (మిగతా 2లో)



# మళ్లీ విస్తరిస్తున్న కరోనా...

**(మొదటి పేజి తరువాయి)**

కరోనా పై భయము తొలగిపోవడంతో జాగ్రత్తలను పెడచెవిన పెడుతున్నారు. అజాగ్రత్తగా ఉంటే మళ్లీ కరోనా వైరస్ విజృంభనతో జరగరానిది జరిగితే చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నట్లు ఉంటుంది. అసలే సీజనల్ వ్యాధులకు కరోనా వైరస్ తొందరగా హరాక్ అయ్యే అవకాశం ఉంటుందని జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. కరోనా మహమ్మారి జాతీయ విపత్తుగా మారి కల్లోలం సృష్టిస్తున్న ఈ సమయంలో జాగ్రత్తలతోనే జీవితాలు సుఖాంతం అవుతాయని వైద్యులు, నిపుణులు పేర్కొంటున్నారు. కరోనా వైరస్ మహమ్మారిని తట్టుకునేలా జాగ్రత్తలతో పాటు రోగనిరోధకశక్తిని పెంచుకోవడానికి బలమైన పోషకాహారాలు తీసుకోవాల్సిందేనని వెల్లడిస్తున్నారు. గతంలో మండలంలో కరోనా మహమ్మారి బారినపడి తట్టుకోలేక మృతి చెందిన వారు దాదాపు వందకు పై బడే ఉంటారు. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనీ నానుడి ని ప్రజలు తూచా తప్పకుండా కరోనా నిబంధనలు పాటిస్తూ వారి శరీరంలో ఇమ్యూనిటీపవర్ పెంచుకోవాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కంటే ముందే తగు జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని ఆలోచించాలి , సరైన పోషకాహారాలు తీసుకోకుండా, జాగ్రత్తలు పాటించకుండా కరోనా బారిన పడి ఆసుపత్రుల్లో చేరి వైద్యం కోసం లక్షలు దారా పోయడం కంటే మన ఆరోగ్యాని మనమే కాపాడుకుంటే పోలా అని అందరిలో ఆలోచన కలగాలి. ఎందుకంటే రోగ నిరోధక శక్తి పెరగాలంటే పోషకాలతో కూడిన ఆహారము తీసుకోవలసి ఉంటుంది, రోగనిరోధక శక్తి ఉన్నవారు వైరస్ బారిన పడినప్పటికీ తొందరలో కోలుకుంటారని, అలాగే వైరస్ బారిన పడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని వైద్యులు పేర్కొంటున్నారు.

**ఇమ్యూనిటీ పెంచే పోషక పదార్థాలు.**

ప్రజలు తమ రోజువారి ఆహారంలో కార్బోహైడ్రేట్స్ ప్రోటీన్స్ ఇతర పోషక విలువలు ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలి. ముఖ్యంగా పాలు, పెరుగు, గుడ్లు, పండ్లు,మాంసము, ఆకుకూరలు, కూరగాయలు, చేపలు, దుంపలు, బాదం కాజు డ్రై ఫ్రూట్ లాంటి ఆహారాన్ని తీసుకునేందుకు జాగ్రత్తలు పడాలి. ఆహారములో సమతుల్యమైన ఆహార పదార్థాలు తీసుకునేందుకు కృషి చేయాలి. దీంతోపాటు రోజు ఒక్కసారైనా వ్యాయామం, యోగ చేయడం ఎంతో ఉపయోగకరం. ఎక్కువగా తాగే నీరు గోరువెచ్చగా, భోజనము వేడివేడిగా ఉండేవిధంగా చూసుకోవాలి. వీటన్నిటికన్నా విటమిన్ సి అధికంగా ఉండే కూరగాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్ తీసుకుంటే చాలా మంచిది. ఈ సమయంలో శాఖాహార మైన, మాంసాహారం అయినా ఏదైనా సమతుల్యంగా తీసుకుంటే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది అని వైద్యులు సూచిస్తున్నారు. వైద్యుల సూచనలు సలహాలు, ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, ఆరోగ్యంగా ఉందాం.



## రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళతాం

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వ విప్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ,అదనపు కలెక్టర్లు పి.గౌతమి,ఎన్.ఖీమ్యా నాయక్,జెడ్పీటీసీ లు, ఎంపీపీ లు,జిల్లా అధికారులు పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.రాజన్న సిరిసిల్ల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పి.గౌతమి కి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం సిరిసిల్ల ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ లో జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై నివేదికను సభ్యుల ముందు ఉంచారు.సభ్యులు పలు అంశాలను లేవనెత్తగా వాటికి అధికారులు వివరణ ఇచ్చారు.ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ క్షేత్ర సమస్యల పై అవగాహన ఉన్న వ్యక్తిగా ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే సర్వసభ్య సమావేశం పెట్టే వరకూ వేచి చూడకుండా,తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.పల్లెలలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందనీ, స్నేహపూర్వక వాతావరణంలో స్థానిక ప్రజా ప్రతి నిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేయాలి అన్నారు.అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళలాగా ప్రభుత్వం భావిస్తున్నందున ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రభావవంతంగా అమలయ్యేలా జిల్లా అధికారులు కృషి చేయాలని కోరారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**(మొదటి పేజి తరువాయి)**

వైకుంఠ ద్వారం ఎదురుగా వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక పైన ముగ్గురు స్వాములను ఆశీనులను చేశారు. ఉదయం 5 గంటలకు మంగళ వాయిద్యములు, మంగళ హారతులు, వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీ మఠాధిపతి శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి మహా స్వాముల వారి కరకమలములచే వైకుంఠ ద్వారాన్ని తెరిచారు. వీరితోపాటు ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసనసభ్యులు గడ్డం వివేక్ దంపతులు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉత్తర ద్వారం ద్వారా స్వామివారలను దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు క్యూ లైన్ లలో నిలబడి ఉత్తర ద్వారం (వైకుంఠ ద్వారం) ద్వారా స్వామివారలను దర్శించుకున్నారు. అనంతరం దేవాలయంలోని స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారల శేవలను శోభాయాత్రగా పురవీధుల గుండా ఊరేగించి ఇసుక స్తంభం వద్ద గల మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి సచ్చిదానంద సరస్వతి, లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి, వివేక్ లు 2024 సంవత్సరపు



దేవస్థానం తరపున ముద్రించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం సచ్చిదానంద సరస్వతి వారిని శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. క్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ధర్మపురి సిఐ రమణమూర్తి, ఎస్సైలు దత్తాత్రి, రామకృష్ణలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, కమీషనర్ రమేష్, రేనోవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, వేముల నరేష్, చుక్క రవి, సురేష్, కాంగ్రెస్ నాయకులు వేముల రాజేష్, ఆశెట్టి శ్రీను, కస్తూరి శ్రీనివాస్ గణేష్, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**యాదాద్రి కి దీటుగా అభివృద్ధి చేస్తా**

ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రాన్ని యాదాద్రికి దీటుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని శనివారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న అడ్లూరి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దయతో తాను శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలుపొందానని, దేవాలయ అభివృద్ధికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, వివేక్ ల సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## దేవాలయాల పరిరక్షణ మన అందరి బాధ్యత

**- శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి**

**సూర్య, రాయికల్**



దేవాలయాల పరిరక్షణ మనందరి కర్తవ్యం అని చిన్న జీయర్ స్వామి శిష్యులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ దేవనాథ జీయర్ స్వామి అన్నారు.గుడి కోట ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రవచన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినం యొక్క ప్రత్యేకతను వివరిస్తూ,ఆచార్య వైభవాన్ని తెలియజేశారు.చిన్నజీయర్ స్వామి చేసే సేవా కార్యక్రమాలలో అందరూ భాగస్వామ్యం స్వీకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు,ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతినిధి ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి,గన్నవరం గంగాధర్,శైలేందర్,ఎనుగందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారం దర్శనంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**(మొదటి పేజి తరువాయి)**

ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా భగవంతుడు బలాన్ని చేకూర్చాలని రాష్ట్ర మంత్రిగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు, హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధితోపాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలను నెరవేర్చి ప్రజల సమస్యల్ని పురస్కరించు విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం చిగురుమామిడి విలేకరులు మంత్రికి శాలువా కప్పి అభినందించారు, ( కొంకట బాలయ్య సాక్షి, పర్శరాములు ఈనాడు, పత్తేం రమేష్ పిఆర్పి న్యూస్ ఛానల్ %�డ% మన తెలంగాణ రిపోర్టర్, జేరు పోతుల సదానందం సూర్య రిపోర్టర్ చిట్టెంపల్లి శ్రీనివాస్ ముద్ర ) అనంతరం సుందరగిరి వెంకటేశ్వర స్వామి కొండపైన వెలసిన సందర్భంగా వృద్ధులు భక్తులు, ప్రజలు కొండపైకి కాలినడకన పోవడం ఇబ్బందికరంగా మారింది, కొండపైకి పోవడం కొరకు ఇంతకుముందు చందాలు వేసుకొని మట్టి రోడ్డు పనులు చేయించడం జరిగింది, వర్షాకాలంలో వర్షాలు పడితే మట్టి రోడ్డు చెదిరిపోతుంది, కొండపైకి ఘాట్ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు సమకూర్చాలని కొండపైకి ఘాట్ రోడ్డు నిర్మిస్తే జిల్లాలోనే విశాలమైనటువంటి మంచి పర్యాటక స్థలము ఏర్పాటు చేయడం, అనేక మందికి ఉపాధి కల్పించినట్లు అవుతుందని సుందరగిరి సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్ వినతి పత్రంలో కోరారు,ఆలయ మాజీ చైర్మన్ జంగా రాజిరెడ్డి మంత్రికి శాలువా కప్పి మంత్రి చేతుల మీదుగా దాదాపు 100 మినీ భగవద్గీత బుక్కులను ప్రజలకు పంపిణీ చేయించడం జరిగింది. మాజీ ఆలయ చైర్మన్ తాళ్లపల్లి సంపత్ కుమార్ గౌడ్ మంత్రికి శాలుతో సత్కరించారు, వెటర్నరీ డాక్టర్ శివకుమార్ మంత్రికి శాలువా కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి. సర్పంచి శ్రీమతి రమేష్. ఆలయ కమిటీ చైర్మన్ గందే సంపత్, ఆలయ ధర్మకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్. ఆలయ ఈవో రాజ్కుమార్. ఆలయ క్లర్క్ బూట్ల కవిత,జిల్లా నాయకులు చిట్టిమల రవీందర్,హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ చిత్తారి పద్మ రవీందర్,కేడియం లింగమూర్తి, మహిళా నాయకురాలు ఓరుగంటి భారతి దేవి, దాసరి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలలో భక్తుల భక్తి భావ

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణం తో పాటు,మండలంలోని ఇటిక్యాల,రామాజీపేట్, భూపతిపూర్, మూట పెల్లి, తాట్లవాయి,చింతలూరు,అల్లిపూర్ గ్రామాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు వందలాదిమంది భక్తుల భక్తి భావం మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి,రామాలయం,లక్ష్మీనరసింహస్వామి, దేవాలలలో వేద పండితులు జన్మానాచార్యులు, రఘునాథ ఆచార్యులు,రాజేశ్వర్ శర్మ,వెంకటకృష్ణ, మహేశ్వర్ శర్మ అలా ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు అర్చనలు చేసి స్వామివారిని ఉత్తర ద్వార దర్శన భాగ్యం కలిగించారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు రాయికల్ జడ్పిటిసి అశ్విని జాదవ్ దంపతులు ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు,ఉప సర్పంచ్లు,మాజీ ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



# నైపుణ్యత మెరుగుపరిస్తే భవిష్యత్తు మనదే

**- డాక్టర్ రాజేశ్వరరావు**

**సూర్య, హుజురాబాద్ రూరల్**

విద్యార్థి కేవలం పుస్తకాల పురుగు గా కాకుండా అందుబాటులో ఉన్న అన్ని వనరులను ఉపయోగించుకొని పరిశ్రమలకు కావలసిన నైపుణ్యత మెరుగుపరు చుకోవాలని, అప్పుడే భవిష్యత్తు మనదని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రాజేశ్వరరావు అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్‌లో ఏఐఎంఎల్, సిఎస్ఈ, ఈఈఈ మొదటి సంవత్సర విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పరిశ్రమకు కావలసిన అధునాతన మైన సాంకేతిక పరిజ్ఞానమును విద్యార్థి దశలోనే నేర్చు కోవాలని, నేర్చుకొనుటకు ఆధునిక సదుపా యాలు అయిన డిజిటల్ లైబ్రరీని, ఇంటర్నెట్ ను






వినియోగిస్తూ ఎన్పిటిఈఎల్ కోర్స్ ఎరా మొదలగు వాటి నుండి సిలబస్‌లో లేని సబ్జెక్టులను నేర్చుకో వాలని అన్నారు. అసైన్ మెంట్స్ పరీక్షలతో సర్టిఫికేషన్ కూడా పొంది యూనివర్సిటీ పరీక్షలకు సమానముగా అకాడమిక్ క్రెడిట్ పొంది ఉద్యోగం సాధించుటకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కేవలం యూనివర్సిటీ నిర్ధారించిన సిలబస్ ప్రకారమే కాకుండా పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందాలని, చదువులో మాత్రమే కాకుండా గేమ్స్, స్పోర్ట్స్, ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్, డాన్సింగ్, సింగింగ్, కరాటే యాక్టివిటీస్ లలో పాల్గొని పరిపూర్ణ వ్యక్తులుగా మారాలని అన్నారు. మొబైల్ ఫోన్ చదువు కొరకు ఉపయోగిం చుకోవాలని, సమయాన్ని వృధా చేయవద్దన్నారు. అనంతరం డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ రావు మాట్లాడుతూ విద్యార్థికి చదువు మాత్రమే ముఖ్యము కాదు విద్యార్థి యొక్క పరిపూర్ణ వ్యక్తిత్వము, విద్యార్థి యొక్క నైతికత కూడా ముఖ్యమైనవని, విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. డాక్టర్ కెప్టెన్ కే. రవీంద్ర బాబు మాట్లాడుతూ సామర్థ్యం కలిగిన విద్యార్థికి తప్పకుండా ఉద్యోగం వస్తుందని, పనిచేస్తున్న పరిశ్రమలో ఎక్కువ సమయము వెచ్చించవలసి వస్తుందని అన్నారు. డాక్టర్ యోగేష్ పుండలిక్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు అపార అవకాశాలు ఉన్నాయని, కొత్త కొత్త పరిశ్రమలు ఎన్నో వస్తాయని, ముఖ్యముగా విద్యుత్ శక్తి రంగంలో పలు మార్పులు వస్తున్నాయని, ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి. మల్లయ్య, కళాశాల రిజిస్ట్రార్ పి. వెంకటయ్య, క్లౌడ్ డేటా సైన్స్ గ్లోబల్ హెడ్ ఆఫ్ ఇంజనీరింగ్ సీనియర్ డైరెక్టర్ వెంకట్ సబ్బాని, కో ఆర్డినేటర్స్ కే. శ్రీనివాస్, ఆర్. రాజశేఖర్, ఏ. సంజీవ రాజు, జి. దీపక్, ఎం. రాకేష్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి..



## పారమితలో కన్నుల పండుగగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య,కరీంనగర్ రూరల్**

స్థానిక నగరం లోని పారమిత విద్యాసంస్థలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు.వేడుకలలో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు, పాడిన గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ సందర్భంగా విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ క్రిస్మస్ తాత బొమ్మ చితలేఖనం పోటీలు నిర్వహించారు. క్రిస్మస్ తాత వేషధారణ పిల్లలను ఆకట్టుకుంది. క్రిస్మస్ తాత పిల్లలకు,ఉపాధ్యాయులకు క్రిస్మస్ గిఫ్ట్ అందజేశాడు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా౹౹ఎ %జు% ప్రసాదరావు తల్లితండ్రులకు,విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు,రశ్మిత, ప్రసూన, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు,హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపిక్రిష్ణ, సమన్వయకర్తలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మీయ వీడుకోలు సమావేశం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ని ప్రాథమిక పాఠశాల లో బదిలీపై వెళ్లిన ఎల్ ఎఫ్ ఎల్ ప్రధాన ఉపాధ్యాయులు రవీందర్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి అంజయ్య మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు అనునవి సర్వసాధారణమని ఇక్కడ ఏ విధంగా మంచి పేరు తెచ్చుకున్నారో బదిలీపై వెళ్లిన పాఠశాలలో కూడా అదేవిధంగా పేరు తెచ్చుకోవాలని ,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని తెలియజేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసర్ల మోహన్ రావు, మన ఊరు -మనబడి పూర్వ విద్యార్థులు రావుల శ్రీనివాస్ గౌడ్ ,తుముల శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ గుంటి భాస్కర్, సిఆర్పి నాగరాజు అదేవిధంగా సహచర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.



## ప్రమాదవశాత్తు కాలుజారి గీత కార్మికునికి గాయాలు

**సూర్య, వీణవంక**



తాటిచెట్టుపై నుండి గీత కార్మికుడు జారిపడడంతో తీవ్ర గాయాలు అయిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉయ్యాల ఎల్లయ్య (38) కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారడంతో అతడు చెట్టుపై నుండి కిందపడి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన గీత కార్మికులు అతడిని హుటాహుటిన జమ్మికుంటకు తరలించి అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించి అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించినట్లు తెలిపారు. కాగా బాధితుడు ఎల్లయ్య సోదరుడు చందర్ పక్షం రోజుల క్రితం ఇదే తరహాలో చెట్టుపై నుండి పడడంతో మృతి చెందాడు.

## చల్లూరు లో వికసిత భారత్ సంకల్ప యాత్ర

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు, మామిడాలపల్లి, ఇప్పలపల్లి గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అందిన తీరుపై తెర ద్వారా మండలములో ఎంపిడిఓ శ్రీనివాస్ ఆధ్వర్యములో అన్ని శాఖల అధికారులు పాల్గొని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుజాత కిషన్ రెడ్డి, జ్యోతి రమేష్, ఎనగంటి విజయ శ్రీనివాస్, ఎంపీటీసీలు మూల రజిత పుల్లా రెడ్డి, సవిత మల్లయ్య లతో పాటు అధికారులు, బిజెపి నేతలు రామిడి ఆది రెడ్డి, నర్సింహ రాజు తో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో భక్తులకు వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని నర్సింగాపూర్ గ్రామంలో శనివారం ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినం సందర్భంగా శ్రీ హరి హర క్షేత్రం నందు శ్రీ యోగ నరసింహ స్వామి వారి ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కలు చెల్లించుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేవస్థానం వద్ద విశేష పూజా కార్యక్రమం తదనంతరం స్వామి వారి దర్శనం ఉదయం 5 గంటల నుండి ప్రారంభించగా భక్తులు ఉత్తర ద్వార దర్శనము వీణవంక రోడ్డులో గల ద్వారం నుండి ఆలయ ప్రవేశం చేసుకున్నారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కోరా జాన్సన్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలో కోరా జాన్సన్ పాఠశాల లో ముందుగానే క్రిస్మస్ సంబ రాలు జరుపుకున్నారు. పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరిక్రిష్టు, సంతోష్ రెడ్డిలు పాల్గొని చిన్నారులు సాంటాక్లాస్, ఎంజిల్స్ వేషదారణలో వివిధ నృత్యాలను, పాటలను, ఉపన్యాసాలను ఇచ్చి చూపరులను అలరించారు, పాటశాల యాజమాన్యం చిన్నారుల మధ్య కేక్ కట్టి చేసి క్రైస్తవ సోదర సోధరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ చేశారు.చిన్నారులు విభిన్న వేషధారణలో అందరిని అలరించారు. డైరెక్టర్ హరిక్రిష్టగారు మాట్లాడుతూ పిల్లల్లో ఇలాంటి కార్యక్రమాలు నూతనోత్సాహన్ని పెంపొంది స్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాటశాల ఉపాధ్యాయ బృంధం విద్యార్థులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా మిని క్రిస్టమస్ వేడుకలు

**సూర్య,కరీంనగర్ రూరల్**



కరీనగర్ లోని సెయింట్ జార్జ ఇంటర్నేషనల్ పాఠశాల సీబీఎస్ ఈ లో క్రిస్టమస్ వేడుకలను ముందస్తుగ ఘనంగా నిర్వహించా రు.ఈ వేడుకలలో సెయింట్ జార్జ ఇంటర్నేషనల్ పాఠశాల, ప్యారాడైజ్ విద్యా సంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి హాజరై టీచర్స్‌తో కలిసి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు శాంటా క్లాజ్ ఏంజెల్ వేషధారణలతో అలరించారు. క్రిస్టమస్ తాత విద్యార్తులకి చాక్లెట్లు బిస్కెట్లు పంచారు. క్రిస్టమస్ ఇతి వృత్తన్ని తెలిపే నాటకం అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో సందడిగా క్రిస్టమస్ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ భార్గవ్, నిరంజన్, కల్చరల్ ఇంచార్జ్ జ్యోతి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి ఎంపిక

**సూర్య,కరీంనగర్ రూరల్,**



స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థి యస్.జి.యఫ్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు ఆల్ఫోర్స్ విద్యాస ంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి తెలిపారు. శనివా రం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినిని చైర్మన్ వి నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని అందులో పాల్గొనేలా ప్రోత్సాహకాలను అందించాలని అన్నారు,ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి యస్.జి.యఫ్ జిల్లా స్థాయి కరాటే పోటీలలో కళాశాలకు చెందినటువంట సామ చక్రి, అండర్ 19, 58 కిలోల విభాగంలో కరాటేలోని స్పారింగ్కు ఎంపికైనాడని హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పారడైజ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య,కరీంనగర్ రూరల్**



రేకుర్తిలోని స్థానిక పారడైజ్ పాఠశాలలో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ డాక్టర్ పి%××% ఫాతిమారెడ్డి హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడికలు ప్రారంభించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధించిన మార్గాన్ని అనుసరించాలని ప్రజలందరూ శాంతి సామరస్యంతో కలిసి ఉండాలని శాంతి స్వరూపుడు యేసు జననం చిరస్మరణీయం అన్నారు. మరో అతిధి విన్సెంట్ లూయిస్ క్రిస్మస్ పండుగ గొప్పతనాన్ని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అకడమిక్ సీఈవో ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టీ వసంత, వైస్ ప్రిన్సిపాల్ ఏ మధు,ఏఓ కే శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దివ్య పడిపూజ మహోత్సవం

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ మహోత్సవం బొంగుని అఖిల్ స్వగృహంలో గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవం లో స్థానిక పూజారి పోలోజ్ సుమన్ శాస్త్రి వేదమంత్రాల ఉత్సవాలతో అయ్యప్ప స్వామికి పూలు, పండ్ల తో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ పుణ్య కార్యక్రమంలో శంకరపట్నం మండల అయ్యప్ప స్వాములు, మహిళలు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మ రలతో భక్తి శ్రద్ధలతో తన్మయం చెందారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**సూర్య జగిత్యాల**

ముక్కోటి ఏకాదశి వేడుకలు జిల్లాలో శనివారం ఘనంగా నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని మార్కెట్ లో గల వెంకటేశ్వర ఆలయం, వేణుగోపాల స్వామి దేవాలయం, మార్కండేయ దేవాలయం, అభయంజనేయ స్వామి దేవాలయాల్లో తెల్లవారు జామున ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా దేవాలయాల్లో భక్తుల కోసం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జగిత్యాల అర్బన్ మండల అంబారీపేట్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్,జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ దంపతులు ఉత్తర ద్వారం నుండి దర్శనమిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ దామోదర్ రావు,సర్పంచ్ లు గంగాధర్, నారాయణ, ఉప సర్పంచ్ లు నారాయణ,శేకర్ రెడ్డి, ఆలయ ఛైర్మెన్ మల్లేష్, ఆనంద్ రావు,స్వామి రెడ్డి, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

**సూర్య,కోరుట్ల టౌన్**

ముక్కోటి ఏకాదశి సంధర్భంగా కోరుట్ల పట్టణంలోని అతిపురాతనమైన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉత్తరద్వార దర్శనం చేసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నేమూరి భూమయ్య, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీరాముల అమరేందర్,వీరబత్తిని దశరథం, గడ్డంసాయికృష్ణ,ఐండ్ల గణేష్, వెంకటి, మ్యాకలనర్సయ్య,ఏంబేరి సత్యనారాయణ, వాసం అజయ్,శ్రీరాముల రవి, తదితరులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.





**సూర్య -కోరుట్ల**

పట్టణంలోని అతి పురాతన దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమై నేటితో ఏడు రోజులు కావాల్సిన సందర్భంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అర్చనలు చేసి స్వామి వారిని పుష్పాలతో అందంగా అలంకరించారు.ఉదయం ఐదున్నర గంటలకే ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం పట్టణంలోని పురవీధుల గుండా స్వామి వారిని ఊరేగించగా మహిళలు భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, ఆలయ ఈవో విక్రమ్, ఆలయ అర్చకులు బీర్నంది నరసింహ చారి, జూనియర్ అసిస్టెంట్ , పిడిపెల్లి నరసయ్య ,ఆయా అవార్డుల కౌన్సిలర్లు భక్తులు పాల్గొన్నారు.

**సూర్య, కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని నూతనంగా ఆలయ ప్రతిష్ట నిర్వహించుకున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించి, భక్తులను ఉత్తరద్వారం గుండా దర్శింపజేయడం జరిగింది. ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా దర్శించుకుంటే సాక్షాత్తు విష్ణుమూర్తిని దర్శించుకున్నట్లేనని మన పురాణాలు చెబుతున్నాయి. స్వామివారికి ఉదయం పంచామృతం అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన ప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమాలలో ఆలయ నిర్మాణ కమిటీ, దాతలు, భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.





**సూర్య, మెట్ పల్లి టౌన్**

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శనివారం పట్టణంలోని వైష్ణవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా ఉదయం నుండి భక్తులు చెన్నకేశవ నాద ఆలయం, మురళి కృష్ణ మందిరం, లక్ష్మీ నరసింహ స్వామి గుడిలతో పాటు వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు భారీ సంఖ్యలో దర్శనానికి బారులు తీరారు. స్వామివారి దర్శనార్థం భక్తుల కోసం వైకుంఠ ద్వారాన్ని తెరిచి ఉంచారు. భక్తులు వైకుంఠ ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా మహిళలు భారీ సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి తమ భక్తుని చాటుకున్నారు. కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ తమ కుటుంబ సభ్యులతో కలిసి వైష్ణవ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలకు వచ్చిన భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందించారు.




## పీవీ నరసింహారావుకు ఘన నివాళి

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణములో కాంగ్రెస్ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు సూచనలతో కాంగ్రెస్ అధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు,అపర చాణక్యుడు ,ఆర్థిక సంస్కరణలకి బీజం వేసినా మహనీయుడు భారత ప్రధానిగా చరిత్రకెక్కిన ఏకైన తెలుగు వ్యక్తి గా పీవీ నరసింహారావు కీర్తి ప్రతిష్టలను సొంతం చేసుకున్నారని, ఈయన పలు మంత్రిత్వ శాఖలను నిర్వహించి తనదైన ప్రత్యేక ముద్ర సొంతం చేసుకున్నారని, ఆయన ప్రధాన మంత్రిగా దేశ ఆర్థికాభివృద్ధి ,సామాజిక అభివృద్ధి కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, తిరుమల గంగాధర్,ఉపాధ్యక్షులు ఎం ఏ నయిం ,కార్యదర్శులు మ్యాకల నర్సయ్య, దండవేని వెంకట్, చిటిమెల్లి రంజిత్ గుప్త , బన్నరాజేష్, నాయకులు నేమూరి భూమయ్య ,చిట్యాల లక్ష్మీనారాయణ ,విరవత్తిని దశరథం, అయిండ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థలోని సమస్యలను పరిష్కరించాలని వినతి

**సూర్య ధర్మపురి:**



విద్యుత్ సంస్థలోని సమస్యలను పరిష్కరించడానికి కోరుతూ జగిత్యాల జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు శ్రీ రాంజీ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను తన నివాసంలో మర్యాద పూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యుత్ సంస్థలోని సమస్యలు వారి కి వివరించగా సానుకూలంగా స్పందించిన ఆయన విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో కలిసి మాట్లాడి అతి త్వరలో పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ముఖ్యంగా ప్రమోషన్, ఈపీఎఫ్, జిపిఎఫ్, అర్టిసన్, రెగ్యులరైజేషన్, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. వీరిలో స్టేట్ ఆఫీస్ బాలు, డివిజన్ ప్రసిడెంట్ శంకర్, ప్రమోద్, ప్రకాష్, రవీందర్ రెడ్డి. ధర్మపురి సబ్ డివిజన్ సెక్రటరీ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి లో మండల సర్వసభ్య సమావేశం

**సూర్య, మెట్ పల్లి టౌన్**

పట్టణంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ మారు సాయిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు అందరికీ ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల ప్రజాప్రతినిధులు మరియు అధికారులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సమస్యలను తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కోసం విధివిధానాలపై వారితో చర్చించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో మాట్లాడి గ్రామంలో జరుగుతున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చి దానికి తగిన పరిష్కారం దిశగా అడుగులు వేయాలని ప్రజాప్రతినిధులను, అధికారులను ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో మండలం లోని సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే సంజయ్



గుడ్ మార్నింగ్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ఆరవ వార్డులో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులోని మంచినీటి, రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఉన్నా అధికారులను సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించారు. అలాగె వార్డులోని పలువురికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ బోయిన్ పల్లి చంద్రశేఖర రావు, మరియు వార్డ్ కౌన్సిలర్లు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగిత్యాలలొ మ్యాథమెటిక్స్ డే క్రిస్మస్ కార్నివాల్

**సూర్య జగిత్యాల**

విద్యార్థులకు గణిత శాస్త్రంలో విషయాలను సమగ్రంగా తెలియజేయాల్సిన అవసరం చాలా ఉందని గణిత శాస్త్రన్ని విద్యార్థి తెలుసుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి నరేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని శివవీధి, కృష్ణనగర్లో ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శనివారం నిర్వహించిన గణిత శాస్త్ర దినోత్సవం, క్రిస్మస్ కార్నివాళ్లకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు శ్రీ రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు గణితశాస్త్రంలోని అంశాల పట్ల సమగ్రమైన అవగాహన కల్పించి, అందులో పాల్గొనేలా ప్రోత్సాహాన్ని అందించాలని అన్నారు. సమాజంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. ప్రత్యేకంగా ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి సృజనాత్మకతను సంబంధించిన విషయాల్లో పాల్గొనడం అనివార్యమని చెప్పారు. పండుగ ద్వారా సంతోషం సోదర భావాన్ని పెంపొందించడం జరుగుతుందని, యేసు క్రీస్తు శాంతికి చిహ్నమని సుఖసంతోషాలకు నిలయమని వారు మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి సమాజంలో ఉత్సాహంగా ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమ ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని చెప్పారు. అంతకుముందు శాంతా క్లాస్ తో పరిచయం చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయుల బృందం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



### భక్తిశ్రద్ధలతో గరుడ ఆంజనేయ స్వామి

# ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గరుడ ఆంజనేయస్వామి ఆలయంతోపాటు నవగ్రహ, నాగదేవత, ధ్వజస్తంబ శిఖర ప్రతిష్టాపన వేడుకలను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈర్ల ఓదెలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం నుండి ప్రారంభమైన ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు కొనసాగనున్నాయనీ అభివృద్ధి కమిటీ తెలిపింది. విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ ఆధ్వర్యంలో మొదటి రోజు కలశ గణపతి పూజ, స్వస్తి పుణ్యహావచనం, పంచగవ్య ప్రాశన, యాగశాల ప్రవేశం, కంకణ ధారణ, యాగశాల ప్రవేశము, నవగ్రహ ,వాస్తు యోగిని, క్షేత్రపాలక సర్వలో భద్ర మండలి మంటప స్థాపన అగ్నిపర్తి స్థాపన, ప్రత్యేక హెూమాలు,తదితర పూజలు నిర్వహించారు.ప్రతిష్టాపన విగ్రహాలు ఊరేగింపుగా మంగళ హారతులతో భక్తుల భజనలతో, ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ మాట్లాడుతూ గంగారం గ్రామంలో శ్రీ గరుడ ఆంజనేయ స్వామి దేవాలయంలో నవగ్రహ నాగదేవత ధ్వజస్తంభ శిఖర ప్రతిష్టాపన మహెూత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయని నేటి నుండి ప్రారంభమై 25వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగను న్నాయన్నారు. 24వ తేదీన స్థాపిత దేవత పూజలు, హెూమాలు విగ్రహాలకు జలాధివసం స్థాపిత దేవత పూజలు, హెూమాలు, జాలాదివాసము, పుష్పాదివాసం, పలాధివాసం, హారతి మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగము నిర్వహిస్తామని, అలాగే 25న ఉదయం నుంచి నిత్య పూజలు 9 గంటల17 నిమిషాలకు రోహిణి నక్షత్ర యుక్త మకర లగ్నం పుష్కరాశ, సుముహూర్తమున మహా గణపతి పూజ నవగ్రహ నాగదేవత శిఖర ధ్వజస్తంభ విగ్రహాల స్థిర యంత్ర ప్రాణ ప్రతిష్టాపన విగ్రహ ప్రతిష్టాపన నిర్వహిస్తున్నామని అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రతిష్టాపన కార్యక్రమాలు విజయవంతం చేయాలని గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఈర్ల ఓదెలు, కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ మేడి తిరుపతి గౌడ్, దేవాలయ అర్చకులు వాసల మర్రి సత్యనారాయణ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఈర్ల ఓదెలు, పురోహితులు తనుగుల శ్రావణ్ శర్మ, బెజ్జవరం రామచంద్ర శర్మ ,పవన్ శర్మ, ఆలయ అభివృద్ధి కమిటీ సలహాదారు మడ్డి రాజమల్లు, గరుడా ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు భద్రతలు వివరించిన రక్షక బటురాలు రజని.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భద్రతలో మెలకువలను స్థానిక పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళ రక్షక బటురాలు రజని వివరించారు. శనివారం పాఠశాల విద్యార్థులు నో బ్యాగ్ డే ను పురస్కరించుకొని స్థానిక రక్షకబట నిలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మహిళ రక్షకభటురాలు రజని పోలీస్ స్టేషన్లో భద్రతలకు సంబంధించిన విషయాలను వారికి క్షుణ్ణంగా వివరించారు. అదేవిధంగా ఫిర్యాదును తీసుకోవడం, ఎఫ్ఐఆర్ నమోదు చేయడం, లాకప్ గదుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి శ్రీనివాస్ ఉపాధ్యాయులు సత్య ప్రకాష్ రావు, వెంకటస్వామి, పురుషోత్తం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కోవిడ్ నియంత్రణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కోవిడ్ 19 నియంత్రణకు ప్రజలంతా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, ప్రభుత్వ యంత్రాంగం తరపున అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సన్నద్ధంగా ఉన్నామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో కోవిడ్-19 నియంత్రణకు అన్ని ఏర్పాట్లు చేశామని, తగినన్ని మందులు, నిర్ధారణ కిట్లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల యందు ఏర్పాటు చేశామని, జిల్లా ఆరోగ్య యంత్రాంగం సంసిద్ధంగా ఉన్నదని తెలిపారు. ప్రజలు భయపడవలసిన అవసరం లేదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరం, దగ్గు, శరీరం బలహీనంగా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉన్నవారు, కోవిడ్ అనుమానిత లక్షణాలుగా భావించి, దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సంప్రదించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. వ్యాది నిర్ధారణ అయిన వారి యొక్క శాంపిళ్ళను జినోమ్ సిక్వెన్సి టెస్టుకు గాంధీ ఆసుపత్రి, హైదరాబాద్ కు పంపించి, ఆ రిపోర్ట్స్ ఆధారంగా తగిన చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం పండుగల సీజన్ కావున ప్రజలు కోవిడ్-19 వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సమావేశాలకు, సమూహాలకు దూరంగా ఉండాలని, సామాజిక దూరం పాటించాలని, మాస్కులు ధరించడం, తరచూగా చేతులను సబ్బుతో కానీ శానిటైజర్ తో శుభ్రపరచుకోవాలని అన్నారు. కోవిడ్ లక్షణాలు ఉన్నవారు భౌతిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరించాలని, నిర్ధారణ పరీక్ష చేయించు కోవాలని పేర్కొన్నారు.



## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**

ముక్కోటి ఏకాదశి వైకుంఠ ఏకాదశి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఆలయ గర్భగుడిలో మూలస్వామికి అలాగే ఉత్సవ విగ్రహాలకు విశేష పూలమాలల అలంకరణతో తీర్చిదిద్దారు. ఉదయం ఐదు గంటలకు స్వామివారిని పల్లకిలో ఆలయం ఆవరణలో ఊరేగించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వారం గుండా దర్శనం కోసం స్వామివారిని నూతనంగా చేయించబడిన వేదికపై ప్రతిష్టించారు. ఈ ధనుర్మాసంలో తిరుప్పావై కి సంబంధించిన 30 పాశురాలను స్వామివారికి అనుసంధానం చేసి,విశేష నైవేద్యాలను సమర్పించారు. మంగళ హారతుల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలను అందించారు. ఉత్తర ద్వార దర్శనం గుండా భక్తులు యధావిధిగా స్వామివారిని దర్శించుకుని తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లా మురళి సదా లక్ష్మీ, సాదుల సుగుణాకర్ సునీత, జలజ, పొదిళ్ల రమేష్ వాసాల రవీందర్ బండి రాము సుభాషిని కట్ట రామతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి...

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అగ్రికల్చర్ కమర్షియల్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కృష్ణమూర్తి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అగ్రికల్చర్ కమర్షియల్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కృష్ణమూర్తి అన్నారు. పెద్దపల్లి లోని చైతన్య జ్యోతి జిల్లా సమైక్య కార్యాలయంలో జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం కు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముక అని అన్నారు . రైతులకు ఎస్బిఐ ఎడిబి బ్యాంకు ద్వారా ట్రాక్టర్స్ లోన్ , వ్యవసాయ%శీ% మీద రుణాలు మరియు కారం, పసుపు, ఆయిల్, వెల్లుల్లి పచ్చళ్ళు, అప్పడాలు యూనిట్లకు పీఎంఎఫ్ ఎంఈ ద్వారా పది లక్షల వరకు రాయితీ రుణాలు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎంలు సంపత్, దివ్య, సీసీలు శ్రీనివాస్ ,రాజ్ కుమార్ రజిత, కృష్ణ బ్యాంకు సిబ్బంది నరేష్ ,రవి , గ్రామ సంఘం వివోఏలు ,మహిళలు రైతులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ కానుకలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణరావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పట్టణంలోని ఎంబి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు ప్రభుత్వం తరపున క్రిస్మస్ కానుకలను అందజేశారు.అనంతరం మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తుగా క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. క్రైస్తవ మతానికి తెలంగాణ ప్రభుత్వం, పెద్దపల్లి శాసన సభ్యునిగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని వారి సమస్యలను ఇబ్బందులను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి మధు మోహన్, మండల తహశీల్దార్లు, క్రైస్తవ మత పెద్దలు, ప్రభుత్వ అధికారులు, జెడ్పీటీసీలు బండారి రాంమూర్తి, వంగల తిరుపతి రెడ్డి, మినుపాల ప్రకాష్ రావు, జిల్లా సంక్షేమ అధికారి మేరాజ్ మహమూద్, తహసీల్దార్లు, ఆర్ఐ నవీన్ రావు, కౌన్సిలర్లు, అధికారులు, పాస్టర్లు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు...

**- ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**

**సూర్య-పెద్దపల్లి రూరల**

వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా పెద్దపల్లి మండలం లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడయి. పెద్దపల్లి మండలంలోని కల్వల క్యాంప్ కార్యాలయంలోని శ్రీ.వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పాల్గొని ప్రత్యేక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోని అలాగే ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరెంగుల రమేష్, ఉప సర్పంచ్ సంతోష్, మున్నూరు కాపు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ట్రినిటీ విద్యార్థులు ఎంపిక..

**సూర్య పెద్దపల్లి**

పట్టణంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన డిప్లమా విద్యార్థులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండో స్థానంలో గెలిచి ఫిబ్రవరి 2, 3 తేదీలలో జరగబోయే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ట్రినిటీ విద్యాసంస్థల అధినేత మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ ట్రినిటీ విద్యా సంస్థల్లో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యతను ఇస్తామని, ఆటలు ఆడడం ద్వారా విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి చదువు పట్ల ఆసక్తి పెంపొందించడం కొరకు ఇది దోహదపడుతుందని, విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం డిస్టిక్ లెవెల్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్ నిర్వాహకులచే ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేష్,చొప్పరి వంశీ, షఫీ, వెంకటేష్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది

**- జగన్నాథ్ పూర్ అభివృద్ధికి కృషి చేస్తాం - పట్ట భద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య,రాయికల్**

ఆదివాసి గిరిజనులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని,జగన్నాథ్ పూర్ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ మండలంలోని మారుమూల ఆదివాసి గిరిజన గ్రామమైన జగన్నాథ్ పూర్ గ్రామంలో జీవన్ రెడ్డి విస్తృత పర్యటన చేశారు. అనంతరం గ్రామస్తులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. సుమారు మూడు గంటల పాటు గ్రామస్థులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సాగు నీరు అందించేందుకు చెరువు మరమ్మత్తు చేయాలని,ఎత్తి పోతల పథకం పునరుద్ధరించాలని గ్రామస్తులు ఎమ్మెల్సీని కోరారు.జగన్నాథ్ పూర్ లో ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి



అంటూ రైతులు,అధికారులతో చర్చించారు. ద్విచక్ర వాహనంపై స్థానికులతో కలిసి వెళ్లి, నిరుపయోగంగా ఉన్న ఎత్తిపోతల పథకాలను పరిశీలించారు.గ్రామంలో ప్రతి ఎకరానికి సాగు నీరు అందించేందుకు అంచనాలు,నివేదికలు రూపొందించాలని నీటి పారుదల అధికారులను ఆదేశించారు.సాగు నీరు అందించేందుకు తీసుకోవాల్సిన అంశాల పై నీటి పారుదల శాఖ అధికారులు, గ్రామస్థులతో కలిసి చర్చించారు.చెరువును నింపేందుకు మరమ్మత్తులు చేపట్టాలని,చెక్ డ్యాం నిర్మిస్తెనే నీరు నిలిచి స్థానిక అవసరాలు తీరుతాయని ఎమ్మెల్సీ అధికారులకు సూచించారు.చందా మామ కుంటను నింపాలని, ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ట్రైబల్ వెల్ఫేర్ నుండి రైతులకు రాయితీ పై మోటర్లు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు.ఆదివాసిల గ్రామాల్లో నూరు శాతం ఇళ్ల నిర్మాణం చేపడతామని,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఆదివాసులకు ప్రాధాన్యత ఇస్తామనీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోపి రాజారెడ్డి,మహేందర్ గౌడ్,సుధీర్ రెడ్డి,శ్రీనివాస్,గ్రామ నాయకులు పరాచ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను సందర్శించిన విద్యార్థులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణం లోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ కి చెందిన 7 వ తరగతి విద్యార్థులు తమ క్షేత్ర పర్యటన లో భాగంగా శనివారం జాతీయ రైతు దినోత్సవము ని పురస్కరించుకుని జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలో గల పంట పొలాలను సందర్శించారు. అదే విధంగా రైతు ఎదుర్కొనే సమస్యలు , పంట వేసే విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, గ్రామీణ శ్రేయస్సుకు గణనీయమైన సహకారి రైతులు. సమాజానికి చేసిన కృషికి బాధ్యత వహించే రైతులందరినీ గౌరవించడం ప్రశంసించడం కోసం, ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటారు.దేశానికి రైతులు చేస్తున్న సేవ, వారి అవసరాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలపై చర్చించేందుకు రైతులను ప్రత్యక్షంగా కలిశారు.పలువురు రైతులు మాట్లాడుతూ దేశంలోని ప్రజలకు ఆహారాన్ని అందించేందుకు నిరంతరం శ్రమించే వారు రైతులనీ అని అన్నారు .వారి పంట పండించే విధానాన్ని, చీడ పీడల నివారణ కోసం వాడే ఎరువుల గురించీ, పంట దిగుబడి వచ్చాక వాటిని అమ్మే విధానాన్ని చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఉపాధ్యాయులు తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం ఈ నెల 26వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సమావేశం కార్యవర్గ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య అధ్యక్షతన జరిగింది.సమావేశంనకు ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం కార్మిక కర్షక శ్రేయస్ కోసం పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా వర్గ రహిత సమాజ స్థాపన కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ ఎన్నో సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని ముందుకు సాగుతూ 98 వసంతాలు పూర్తి చేసుకొని 99వ వసంతంలో అడుగుపెడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల 26న దేశవ్యాప్తంగా అన్ని శాఖల్లో సిపిఐ జెండాలు ఎగరవేసి ర్యాలీలు సభలు సమావేశాలు జరపాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి, కొయ్యడ సృజన్ కుమార్,అందే స్వామి, బోయిని అశోక్ గూడెం లక్ష్మి కసిరెడ్డి సురేందర్ రెడ్డి తోపాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగిల్లి లక్ష్మారెడ్డి, పైడిపల్లి రాజు, కిన్నెర మల్లమ్మ,కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్,బోయిని తిరుపతి,గుడిసెల తిరుపతి గౌడ్,బ్రాహ్మణపల్లి యుగంధర్, బోనగిరి మహేందర్, బూడిద సదాశివ, చాడ శ్రీధర్ రెడ్డి కంది రవీందర్ రెడ్డి, రామారపు వెంకటేష్ లు హాజరయ్యారు.ం



## కోరుట్లలో క్లీన్ టాయిలెట్ క్యాంపియన్

**సూర్య,కోరుట్ల టౌన్**

స్వచ్ఛ భారత్ లో భాగంగా కోరుట్ల పట్టణ మున్సిపాలిటీలో డిసెంబర్ 5 నుండి 25 వరకు క్లీన్ టాయిలెట్ క్యాంపియన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా శనివారం కోరుట్ల పట్టణంలోని కల్లూరురోడ్ లో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ర్యాలీ నిర్వహించి న్యూ బస్టాండ్ సమీపంలోని పబ్లిక్ టాయిలెట్ వద్దకు వెళ్లి బహిరంగ మలమూత్ర విసర్జన (%ాఖ/ాణ%)నిషేధించాలి. పబ్లిక్ టాయిలెట్ ఉపయోగించాలని నినాదాలు చేశారు.అంతే కాకుండా ఇంటిగ్రేటెడ్ వెజ్ మార్కెట్లో కూరగాయల దుకాణదారుల వద్దకు వెళ్ళి అవగాహన కల్పిస్తూ పబ్లిక్ టాయిలెట్ ఉపయోగిస్తామని వారిచే వాగ్దానాలు చేపించారు. అంతేకాకుండా ఈక్యాంపియన్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని ప్రజలు పరిసరప్రాంతాల నుంచి కోరుట్ల పట్టణానికి వచ్చేటటువంటి ప్రజలు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకుని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ %ు%.రాజేశ్వర్,మేనేజర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ గజనంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేష్,మున్సిపల్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీ హరి హర క్షేత్రం తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోనీ ఆలయాల్లో భక్తులు ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామికి ఉదయం నుండే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు .ఉదయం నుండే ఉత్తరం ద్వారా శ్రీవారి దర్శనానికి భక్తులకు సదు పాయము కల్పించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని కొలిచారు. అనంతరం అర్చకులు భక్తులకు ఆశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి అంటే మూడు కోట్ల ఏకాదశులతో సమానమని అన్నారు. ముక్కోటి ఏకాదశి రోజు స్వామి వారిని దర్శనం చేసుకుంటే సకల పాపాలు పోయి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున మహావిష్ణువు గరుడ వాహనరూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.

## ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్గా బోగోజు శ్రీనివాస్

**సూర్య మంథని**



తెలంగాణ రాష్ట్ర రీజినల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యునిగా బోగోజు శ్రీనివాసును నియమిస్తూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ రీజనల్ ఆఫీసర్ షిఫాలి కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్రమంత్రి,రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి సూచనలు మేరకు. శ్రీనివాస్ కు ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడుగా నియమక ఉత్తర్వులు జారీ అయ్యాయి. తనను రాష్ట్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యునిగా నియమించినందుకు. రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కృష్ణారెడ్డి తో పాటు జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ రామనాథ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల ప్రదీప్ రావు తో పాటు మంథని నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డికి, సీనియర్ బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాతా ఇనుప సామాను దుకాణంలో రేషన్ బియ్యం పట్టివేత

**సూర్య జగిత్యాల**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలో పాత ఇనుప సామాను దుకాణంలో ఆకస్మిక తనిఖీలు చేయగా రేషన్ బియ్యం అక్రమ నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారి జే. వెంకటేశ్వర్ రావు తెలిపారు. కొడిమ్యాల మండలంలోని పూడూర్ గ్రామంలో వారణాసి ప్రభాకర్ పాత ఇనుప సామాను దుకాణంలో అక్రమంగా నిల్వ చేసిన 73.80 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనపరుచుకొని అట్టి యజమాని పై 6ఎ కేసు, క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. స్వాదినపరుచుకున్న రేషన్ బియ్యాన్ని గోదాం కు తరలించి, ఉత్తర్వులు వచ్చు వరకు భద్రపరిచినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరా అధికారి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చుకుని చౌకధరల దుకాణాల ద్వారా బియ్యం పంపిణి చేస్తున్నారని, బియ్యం అక్రమ వ్యాపారం చేయవద్దని అనేక సందర్భాల ద్వారా తెలియజేస్తున్నప్పటికి కొందరు అదే పనిగా బియ్యంను అక్రమ వ్యాపారం చేస్తున్నారని, అలాంటి వారిని ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు చేపట్టబడుతుందని పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్ రావు అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు మెడికల్ కిట్ల పంపిణీ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల మండల వనరుల కేంద్రంలో టీఆర్టీఎఫ్ ఎంఎస్ బడి సంయుక్తంగా ఏర్పాటుచేసిన ప్రథమ చికిత్స కిట్ పంపిణీ కార్యక్రమంలో శనివారం మండల విద్యాధికారి గాయత్రి తో కలిసి మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్ పాల్గొన్నారు.1000 పాఠశాలలకు మెడికల్ కిట్ల పంపిణీ లో భాగంగా జగిత్యాల అర్బన్ మండలంలోని 20 ప్రభుత్వ పాఠశాలలకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలకు మెడికల్ కిట్లను పంపిణీ చేయడం పట్ల మండలంలోని ప్రధానోపాధ్యాయులు టిఆర్టిఎఫ్ సంఘాన్ని ఎమ్మెస్ బడి డాట్ కం సభ్యులకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ అర్బన్ మండల శాఖ అధ్యక్షులు ఎం కరుణాకర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి భోగ శేఖర్ సంఘ నాయకులు నర్సయ్య రఘుపతి, చిట్టిబాబు సమియుద్దిన్, సరంజామా తిరుపతి హబీబుద్దీన్ శ్రీదేవి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



## పీవీకి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



మాజీ ప్రధాని తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు19వ వర్ధంతి వేడుకలను సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి వేడుకలను సిరిసిల్ల పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక గాంధీ చౌక్ వద్ద పీవీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు ఎన్నో ఆర్థిక సంస్కరణ తీసుకువచ్చాడని తెలిపారు. దేశంలోనే ఎంతోమందిని ఆర్థికవేత్తలుగా తయారుచేసిన గొప్ప వ్యక్తి పీవీ నరసింహారావు అని అన్నారు.నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్,పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, కాముని వనిత,వెలుముల స్వరూప, సామల పావని,సూర దేవరాజు,ఆకునూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్య రుద్రంగి**

ముక్కోటి ఏకాదశి పురస్కరించు కొని శనివారం రుద్రంగి మండలం లోని పలు ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారు ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ఉత్తరద్వారం ద్వారా భక్తులకు దర్శనం కలిపించడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ముక్కోటి ఏకాదశికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని, చుట్టు ప్రక్కల గ్రామాల నుండి కూడ భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు కావున భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శంకర్ తెలిపారు. రుద్రంగి గ్రామ శివారులోని శ్రీ గండి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



**సూర్య సిరిసిల్ల టౌన్**

ధనురాశిలో సూర్యుడు సంచరించే మాసం ధనుర్మాసం. ఈ మాసంలో వచ్చే శుక్లపక్ష ఏకాదశిని వైకుంఠ ఏకాదశి,ముక్కోటి ఏకాదశిగా వ్యవహరిస్తారు. ముక్కోటి దేవతలు ఆ శ్రీహరిని దర్శించుకునే రోజే ముక్కోటి ఏకాదశి కావడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు ఉత్తర ద్వారం గుండా ఆ శ్రీమన్నారాయన్నున్ని దర్శించుకున్నారు. ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే మార్గం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజునే శివుడు హాలాహలం మింగాడు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది. ఈ రోజున వైష్ణవ ఆలయాల్లో



ప్రత్యేక పూజలు, హెూమాలు, ప్రవచనాలు, ప్రసంగాలు ఉంటాయి. సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున నాలుగు గంటలకు వెంకటేశ్వర స్వామి సతీసమేతంగా ఉత్తర ద్వారం గుండా వేంచేసి భక్తులకు దర్శనం ఇచ్చారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్తర ద్వారం గుండా భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాటు చేశారు. దర్శనానికి క్యూలైన్లను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాటు చేశారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆ వైకుంఠ వాసుల్ని ఉత్తర ద్వారం గుండా దర్శించుకుని జన్మజన్మల పాపాలను తొలగించుకున్నారు. ఉదయం మూడు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారు గరుడ వాహనంపై దేవాలయ మాడవీధుల గుండ గోవిందా నామస్మరణతో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.




## గాలిపల్లి జెడ్పీ హెచ్ ఎస్ కు కంప్యూటర్ ల వితరణ

**సూర్య. ఇల్లంతకుంట**



మండలం లోని గాలిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నవజీవనం సాంఘిక సేవా సంస్థ భువనగిరి వారు రూ. లక్ష విలువగల 2 కంప్యూటర్లను వితరణగా అందజేశారు. గాలిపల్లి వాస్తవ్యుడు, ప్రభుత్వ ఉపాధ్యాయులు సింగిరెడ్డి జలంధర్ రెడ్డి కూతురు సౌమ్య రెడ్డి చేతుల మీదుగా10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పావని మాట్లాడుతూ కంప్యూటర్ లు, ఉపకరణాలు విద్యార్థిని,విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. నవజీవనం సాంఘిక సేవా సంస్థ నిర్వాహకులు రాపోలు జీవన్ రెడ్డి, పరీక్ష ప్యాడ్స్ నోట్ బుక్స్ పెన్నులను అందజేసిన సౌమ్య రెడ్డి లను అభినందించారు. సెస్ డైరెక్టర్ మల్లు గారి రవీందర్ రెడ్డి, ఎస్ ఎం సి చైర్మన్ సుధగోని శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ ఫుల్లుగారి చంద్రారెడ్డి, కో ఆప్షన్ నెంబర్ అరుకుటి మల్లేశం, పోచయ్య, సిఆర్పి మల్లేశం,ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి,శ్రీనివాస్,రమేష్,శ్రీనివాస్, సుజాత, సునిత, స్రవంతి, విద్యార్థిని విద్యార్థులున్నారు.

## బాధితురాలి కుటుంబానికి "మత్స్య శాఖ చైర్మన్" పరామర్శ

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని గాలిపల్లి గ్రామానికీ చెందిన మంత్రి గౌరవ్వ పెద్ద కుమారుడు రాములు అనారోగ్య బారినపడి మృతి చెందగా ఆ కుటుంబానికి మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ చొప్పరి రాంచంద్రం, ముదిరాజ్ సంక్షేమ మండల శాఖ సంఘ నాయకులు, సభ్యులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కుటుంబానికి మత్స్య శాఖ అన్ని విధాలా అదుకునేలా కృషి చేస్తామని తెలిపారు. ఆ కుటుంబానికి సంక్షేమ సంఘం నుండీ ఆర్థిక సహాయంగా రూ.5 వేలను అందజేశారు. మండల సంఘ ఉపాధ్యక్షులు పండుగు నారాయణ, ఇల్లంతకుంట సర్పంచ్ కూనవేని భాగ్యలక్ష్మి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు ఏంద్ర బుచ్చయ్య, గాలిపెల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తో పాటు ముదిరాజు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు వైద్యుడి డ్రెస్ లు అందజేత.

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని ముస్కానిపేట గ్రామ క్రికెట్ క్రీడాకారుల జట్టుకు అదే గ్రామానికీ చెందిన కరీంనగర్ సుప్రీం హాస్పిటల్ సిరవేని తిరుపతి యాదవ్ అనే వైద్యుడు రూ.15 వేల విలువ గల డ్రెస్ లను వితరణ గాశనివారం అందజేశారు. ఈ సంధ్భంగా క్రీడాకారులు వైద్యుడు తిరుపతి కి దన్యావాదాలు తెలిపారు. భవిష్యత్తులో క్రీడలకు సంబంధించి ఎటువంటి సహాయం కావాలన్నా ముందు ఉంటాననితిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దం రమణ రెడ్డి,క్రీడాకారులు పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో అంగరంగవైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్యకోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి లోగల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. నూతన వస్త్రాలతో, పూలతో అందంగా అలంకరించి పల్లకి సేవలో స్వామివారిని భక్తులు భజనలతో,సంకీర్తనలతో ఆలయ ఆవరణలోని వేదికపై ఉంచారు. భక్తులు ఉదయం నుంచే స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొక్కుల భారత,నాయకులు లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి,రాంరెడ్డి,కొక్కుల రాజు,ఆలయ అర్చకులు తిరునహరి కృష్ణ, లక్ష్మణాచారి, ఆలయ సూపింటెండెంట్ కమలాకర్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### - వేములవాడ సబ్ కోర్టు న్యాయమూర్తి రవీంధర్

**సూర్య రుద్రంగి**

చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వేములవాడ సబ్ కోర్టు న్యాయమూర్తి సత్తు రవీంధర్ అన్నారు. తెలంగాణ హైకోర్టు ఆదేశానుసారం న్యాయ సేవాధికార సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో శనివారం రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ సబ్ కోర్ట్ న్యాయమూర్తి సత్తు రవీందర్ హాజరై మాట్లాడుతూ ఈ దేశ చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు ప్రతి పౌరుడు బాధ్యతగా తెలుసుకొని వాటిని అనుసరించాలని అన్నారు. విద్యార్థి దశ నుండే చట్టాలను తెలుసుకుంటూ వాటిపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తు బాగుంటుంద న్నార. భారత రాజ్యాగం చట్టాలకు మూలమని ర్యాజాంగం ద్వారా మహిళలకు అనేక హక్కులు కల్పించారని తెలిపారు. చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే అవసరమైన సందర్భంలో అందిపుచ్చుకునే అవకాశం ఉంటుందన్నారు. న్యాయ సేవాధికర సంస్థ ద్వారా కూడా ప్రజలకు ఉచితంగా న్యాయ సేవలు అందుతాయని వాటిని అవసరం ఉన్నప్పుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తు తామే నిర్ణయించుకుని అవకాశం ఉన్నందువల్ల సరైన మార్గం ఎంచుకొని ఆ లక్ష్యాన్ని చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తర్రె ప్రభలత, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయలు అంజలి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట రాజు, సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణరెడ్డి, సంటి సుజీవన్, గంగరాజు, కోళ్ల శ్రీనివాస్, భానుకృష్ణ, శ్రీనివాస్ తో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## జిల్లా ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల పరిధిలోని తడగొండ గ్రామములో జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి అధ్వర్యంలో పరాదీప్ ఫాస్ఫేట్ లిమిటెడ్ కంపెనీ వారి సహకారంతో జాతీయ రైతు దినోత్సవం కిసాన్ దివస్ సందర్భంగా సమీకృత వ్యవసాయ పద్ధతుల మీద రైతులతో శాస్త్రవేత్తల చర్చా గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించారు రైతులందరూ ప్రతి సంవత్సరం ఒకటి లేదా రెండు పంటల మీదనే దృష్టి పెట్టకుండా సమీకృత వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. తదనంతరం వ్యవసాయ పరిశోధనా స్థానం, కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త డా. జి. మంజులత సమీకృత వ్యవసాయ విధానాలను రైతులకు వివరించారు. ప్రస్తుత పరిస్థితులలో మొక్కజొన్న పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియచేసారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ రైతులందరూ మూస పద్ధతిలో వ్యవసాయం చేయకుండా నూతనంగా వస్తున సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవలని రైతులను కోరారు. అలాగే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, జగిత్యాల శాస్త్రవేత్త డా. పి. మధుకర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వరిలో నూతనంగా విడుదలైన రకాలు వాటి గుణగణాలను వివరించారు. తదనంతరం జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా. రాజేంద్రప్రసాద్ వరిలో చీడ పీడల యాజమాన్యం ముఖ్యంగా యాసంగిలో వచ్చు అగ్గి తెగులు ,మోగి పురుగు యాజమాన్యం గురించి వివరించారు. అనంతరం వ్యవసాయంలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన రైతులు శీలం రామచంద్ర రెడ్డి, భుమల్ల మహేష్, కట్ట నర్సయ్య, సింగర్ మధు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవాయాధికారి ప్రణీత, పరదీప్ ఫాస్ఫేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి అచ్యుత్ రెడ్డి, సర్పంచ్ చిందం రమేష్, ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# పేద క్రైస్తవులకు క్రిస్మస్ కానుక

## -నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు
## -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**
క్రైస్తవుల ప్రధాన పండుగ క్రిస్మస్ రోజున పేద క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించాలనే ఒక గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్రిస్మస్ కానుక ను అందించడం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని ఓ ప్రైవేటు గార్డెన్స్‌లో జరిగిన క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని వెయ్యి మంది నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు ప్రభుత్వం నుండి వచ్చిన కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ క్రైస్తవులు దేవుని కుమారుడని నమ్మే యేసుక్రీస్తు జన్మదినాన్ని గుర్తుచేసుకోవడానికి క్రిస్మస్ ను జరుపుకోవడం జరుగుతుందని వివరించారు. ప్రభువైన ఏసుక్రీస్తు అనుగ్రహంతో దేశ, రాష్ట్ర ప్రజలతో పాటు రామగుండం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ



సుఖ:సంతోషాల తో ఉండాలని కోరారు. ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని, క్రిస్మస్ పండుగతో ప్రతి ఇంటా శాంతి సౌభాగ్యాలు నెల కొనాలని ఆకాక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రతి నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు అందుతాయని చెప్పారు. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, త్వరలోనే ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యలు పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రాజ్ ఠాకూర్ క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని సెక్రెడ్ హార్ట్ స్కూల్ లో జరిగిన మేరి క్రిస్టమస్ వేడుకల్లో సైతం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే హోదాలో మొదటిసారిగా వచ్చిన రాజ్ ఠాకూర్ కు విద్యార్థులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే ఒక లక్ష్యం ఏర్పరుచుకొని, దాని సాధన కోసం నిర్విరామంగా కృషి చేయాలని, విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తో పాటు పలువురు కార్పొరేటర్లు, అధికారులు, క్రైస్తవ మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ముక్కంటి చెంత.. ముక్కోటి వేడుకలు

## -పల్లకి సేవలో ఉత్సవమూర్తుల ఊరేగింపు -ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు జరిగాయి. శనివారం ఉదయం తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు కొనసాగింది ఆలయ పరిసరాల్లో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించి ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో స్వామీ వారి దర్శనం కోసం భక్తులు వేకువ ఝాము నుంచే ఆలయాల వద్ద క్యూ కట్టారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజలు అభిషేకాలతో ఆలయాల ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోతున్నాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది



శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ఉత్సవమూర్తుల ఊరేగింపులో పాల్గొన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయం ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, భక్తులు ఆలయ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఉత్సాహంగా.. ఉల్లాసంగా
# అల్ఫోర్స్ క్రిస్మస్ సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
పండుగల ద్వారా సంతోషం వెలువిరుస్తుందని, సోదర భావాన్ని పెంపొందించడం జరుగుతుందని మరియు ఏసుక్రీస్తు శాంతికి చిహ్నమని, సుఖసంతోషాలకు నిలయమని, వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి సమాజంలో ఉత్సాహంగా, ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.
వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలలో భాగంగా పండుగ వాతావర్లం వెల్లివిరిసే విధంగా ఘనంగా ఏర్పాటు చేసినటువంటి "క్రిస్మస్ కార్నివల్" ముఖ్యఅతిథిగా హాజరై కేక్ ను కట్చేసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ దేశవిదేశాల్లో నూతన సంవత్సర ఆవిర్భావానికి సూచికగా ముందస్తుగా ఆకాశమే హద్దుగా విద్యుత్కాంతుల నడుమ, కేరింతల మధ్య బంధుజన ప్రీతితో అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ ఏసుక్రీస్తు జననం సూచిస్తుందని, ప్రేమ-అప్యాయతలకు ప్రతీక అని తెలుపుతూ ఈ పండుగ శాంతి ప్రపంచానికి నాంది పలుకుతుందని చెప్పారు. ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం చాలా గొప్పదని మరియు ప్రతి ఒక్కరు విధిగా తెలుసుకొని జీవితంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించి సంతోషంగా జీవనాన్ని కొనసాగించాలని తెలియజేశారు. ఏసుక్రీస్తు శాంతి స్థాపనకై ఎనలేని కృషి చేశారని, ఇతరుల్లో మానవతావాదం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వారిని తోటివారికి సహాయం చేసే విధంగా తయారు చేశారని, ప్రపంచంలోని అన్ని దేశాలలో క్రిస్మసన్ను వైభవంగా నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని రెట్టింపు చేశారు.







# క్రైస్తవులకు బైబిలే భక్తిమార్గం

## మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య - మానకొండూర్ :**
కుల, మతాలకతీతంగా అన్ని వర్గాల పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ పేదప్రజలకు కానుకలు అందజేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి గ్రామంలోని కే.ఎస్.ఆర్.ఫంక్షన్ హాల్ లో కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపి, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు అందజేసి,అనంతరం విందు భోజనాలు ఏర్పాటు చేశారు. మానకొండూరు నియోజవర్గం నుండి క్రైస్తవులు ఆయా ప్రార్థనల పాస్టర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ లోక రక్షకుడు ఏసుక్రీస్తు బోధనలు ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు. క్రైస్తవులకు బైబిలే భక్తిమార్గం చూపిస్తుందని, ప్రభువు చెప్పిన మాటలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. క్రిస్మస్ పండుగ దినాన పేదలకు సహాయ సహకారాలు అందించి పండుగను ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకునే విధంగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచన, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఓరుగంటి ఆనంద్, నియోజకవర్గం పాస్టర్ల అధ్యక్షులు జయరాజ్, నయాబ్ తహశీల్దార్ అజ్మత్ నవాజ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీంద్ర చారి ,నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, గసికంటి సంపత్, రామిడి తిరుమల్ రెడ్డి, కొత్తకొండ శంకర్, శ్రీనివాస్ గౌడ్, వాల అంజుత్ రావు,కోమకుల శ్రీనివాస్ పాల్గొన్నారు..

# అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న జువ్వాడి

**సూర్య -కోరుట్ల**
కోరుట్ల మండలం లోని యూసుఫ్ నగర్ గ్రామం లోని శివాలయం లో శనివారం శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు .ఈ పడిపూజ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదం లు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం గౌడ్, లింబాద్రి , అంజిరెడ్డి పాల్గొన్నారు.




విలేకరులు కావలెను
పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారిగా విలేఖరులు కావలెను
పెద్దపల్లి
◆ పెద్దపల్లి టౌన్ ◆ జూలపల్లి ◆ రామగుండం
◆ కమాన్‌పూర్ ◆ పాలకుర్తి
జగిత్యాల
◆ మేడిపల్లి ◆ సారంగపూర్
◆ పెగడపల్లి ◆ మెట్‌పల్లి రూరల్
అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి 2. సమకాలీన పరిస్థితులపై అవగాహన 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
సూర్య
ఆసక్తి గలవారు సంప్రదించగలరు.
సూర్య కరీంనగర్ యూనిట్,
సెల్: 9492983400

# ఆన్ లైన్ కొనుగోళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ బీ. ఎస్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆన్ లైన్ కొనుగోలు అంశం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వినియోగదారుడు అప్రమత్తత తో మెదలాలని జిల్లా అదనపు (రెవెన్యూ ) కలెక్టర్ బీఎస్ లత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సముదాయ భవనం లో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 24 వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఈ కామర్స్ మరియు డిజిటల్ వర్తక శకంలో వినియోగదారుల రక్షణ అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ సమాజ మార్పు లో భాగంగా వ్యాపార రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులతో ఈ -కామర్స్ మార్కెటింగ్ అందుబాటులో కి వచ్చిన నేపథ్యంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. 1986లో వినియోగదారుల




చట్టం అమల్లోకి వచ్చిందని, అమలులో ఉన్న లోటు పాట్లను సమీక్షించి దాని స్థానంలో ప్రభుత్వం కొత్తగా 2019 వినియోగదారుల చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ కొత్త చట్టం జులై 20, 2020 న అమలు అయ్యిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆన్ లైన్ కొనుగోళ్లు సర్వసాధారణం అయ్యాయన్నారు. ఈ క్రమంలో జరిగే మోసాలు నిలువరించేందుకు, వినియోగదారుల హక్కులను కాపాడుకునేందుకు ఈ చట్టం ఉపయోగపడు తుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు చట్టం పై అవగాహనా పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. సమాజం లో ప్రజల ఆలోచన విధానం లో మార్పు రావాలని, ఆ మార్పు సమాజ మార్పు కు దారితీసి ఒక ఉద్యమంగా రూపాంతరం చెందుతుందని అనడం లో ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహనా పెంపొందించుకొని తమ హక్కులకై పోరాటం చెయ్యాలని తద్వారా న్యాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా తూనికలు కొలతల అధికారి హాజీజ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హతీరాం, పౌర సరఫరాల డిప్యుటీ తహసీల్దార్ రాకేష్, కన్జ్యుమర్ అవేరేనెస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు సిరిసిల్ల రాజేందర్ శర్మ, ఉపాధ్యక్షులు అలుగునూరి ప్రదీప్ కుమార్, సభ్యులు కదర్ల రంజిత్ కుమార్ తో పాటు వ్యాపారులు, పౌరసరఫరాల శాఖ సిబ్బంది తదితరులున్నారు.

## తునికి వసంత్, దేవునూరి రవీందర్ లకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**



మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షునిగా తునికి వసంత్ ను, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవునూరి రవీందర్ లు ఎంపిక కాగా శనివారం వారిని హుజురాబాద్ పట్టణంలో ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి అప్పగించిన పదవులను సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, ఇంజం వెంకటస్వామి, మారేపల్లి శ్రీనివాస్, కొంద్ర నరేష్, బత్తుల రాజలింగం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, బొడ్డు సంజీవ్, మొలుగూరి శ్రీనివాస్, తునికి సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, మోరే సతీష్, మిడిదొడ్డి శ్రీనివాస్, మాట్ల బుచ్చయ్య, మహమ్మద్ రఫీ, కలవల మల్లయ్య, రుద్రారపు రవితేజ, కాటిక రవి తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సత్యనారాయణ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల తిరుపతి కుమార్తె శ్రీలేఖ వివాహ కార్యక్రమానికి శనివారం హాజరై నూతన వధూవరులను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి క్రిష్ణారెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గూడూరి స్వామి రెడ్డి, నాయకులు కౌరు సుగుణాకర్ రెడ్డి, సొల్లు బాబు, కిరణ్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, మిడిదొడ్డి శ్రీనివాస్, టేకుల శ్రావణ్, మిడిదొడ్డి రాజు, విష్ణు, రాజేష్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ లో స్థానం పొందిన క్రీడాకారులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన హుజురాబాద్ పట్టణానికి చెందిన హాకీ క్రీడాకారులను హాకీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణం క్రీడలకు పెట్టింది పేరని అన్నారు. హుజురాబాద్ కు చెందిన పలువురు క్రీడాకారులు ఇటీవల మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి లో అండర్ -17 బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ లో రాజేష్, బాలికల విభాగంలో మేఘన, దత్తప్రియ, నికిత లు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి హాకీ కి ఎంపిక అయ్యారని తెలిపారు. కామారెడ్డిలో నిర్వహించిన అండర్ - 14 హాకీ టోర్నమెంట్ లో నిమ్మటూరి మిధున మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి హాకీ క్రీడకు ఎంపికైంది. బాలుర విభాగంలో కొండపాక రిత్విక్ జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్ కు ఎంపికయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ కార్యదర్శి గంగిశెట్టి ఉమామహేశ్వర్, ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, క్రీడాకారులు చింత శ్రీనివాస్, హాకీ కోచ్ టి. శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, సాదుల శ్యామ్, భీమగోని సురేష్, వేల్పుల రత్నం, తిరుపతి, మాటూరి రాజేష్, నిమ్మటూరి సాయి కృష్ణ, గుడ్డేలుగుల ప్రదీప్, చోటు, రాజకుమార్, బత్తుల సమ్మయ్య, సతీష్, సలీం, పంజాల శ్రీధర్ గౌడ్, సారయ్య గౌడ్, దామోదర్ రమేష్, రావుల రాజా, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**సూర్య చిగురు మామిడి..**



చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి సొసైటీ అధ్యక్షులు మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతే దేశానికి వెన్నుముక అంటూ జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సొసైటీ ముందు కేక్ కట్ చేసినా తదుపరి గ్రామ రైతులను శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. గ్రామంలో జె ఎఫ్ ఆర్మా సర్వీసెస్ వారి సహకారంతో పార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సహకారంతో జాతీయ రైతు దినోత్సవం జరిపారు. తదుపరి అతిథులు మాట్లాడుతు సాగు లో తీరిక లేకపోయినా కష్టంలో తోడు లేకపోయినా దిగుబడి పై నమ్మకం లేకపోయినా రైతు గానే పోరాటం చేస్తూ దేశానికే అన్నం పెట్టేదే రైతేనని కొనియాడారు. జాతీయ రైతు దినోత్సవం డిసెంబర్ 23న దేశ వ్యాప్తంగా జరుపుకోవడం చాలా సతోషం అని అన్నారు, మన దేశ 5వ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ రైతు దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. అదే విధంగా రైతే దేశానికి వెన్నెముకగా నిలుస్తున్న రైతులకు పాదాభివందనాలు చేస్తున్నాము అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ సన్నీల్ల వెంకటేశ్ సొసైటీ అధ్యక్షులు మంద శ్రీనివాస్ ఉప సర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి డైరెక్టర్లు రాజ బహదూర్ నరసింహారెడ్డి వెంకన్న బరిగెల సంపత్ కొల్లిపాక సులోచన శ్రీనివాస్ %జీఖీూ=వీ% సర్వీసెస్ ప్రతినిధులు దీక్షిత్ వెంకటేశ్ రైతులు మధు గౌడ్ రాజేశ్వర్ రెడ్డి చంద్రయ్య భూమయ్య సతీష్ యాదవ్ ముత్తయ్య ఎల్లారెడ్డి రాజిరెడ్డి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## మత్స్యకార సంఘం బలోపేతమైతే దళారీ వ్యవస్థ తగ్గుతుంది

### - ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపకులు పిట్టల రవీందర్

**సూర్య, హుజురాబాద్**



మత్స్యకార సహకార సంఘాలు బలోపేతమైతే దళారీ వ్యవస్థ తగ్గుతుందని, మత్స్యకారుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ అన్నారు. శనివారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి లో కేంద్ర ప్రభుత్వ ( ఎస్.ఎఫ్.ఏ.సీ) సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఏర్పాటులో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల రవీందర్ తో పాటు ప్రకృతి పర్యావరణ సంస్థ సీఈవో మూగ జయశ్రీ లు మాట్లాడుతూ మత్స్యకార ఉత్పత్తి దారుల సంఘాల పాలకవర్గ సభ్యులకు సంఘం పనితీరు వాటి నిర్వహణపై అవగాహన పెంచుకోవాలి అన్నారు. మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సహకారంతో ఏర్పాటైన మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ రాయితీలు, వ్యవసాయ, చేపల ఉత్పత్తులకై మార్కెటింగ్ సౌకర్యం, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల వంటి సదుపాయాలు కల్పించబడతాయని కృషి విజ్ఞాన కేంద్రం మత్స్య శాస్త్రవేత్త ప్రభాకర్ వివరించారు. సంఘాల్లో ప్రతి మత్స్యకారుడు వాటాదారులుగా చేరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పడిదం బక్కారెడ్డి, ప్రకృతి పర్యావరణ సంస్థ ప్రతినిధులు నారదాసు ఈశ్వర్, పల్లేర్ల సుమలత, జక్కినవేని గంగా భవాని మత్స్యకార సంఘ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## రాయికల్ లో ఘోర రోడ్డు ప్రమాదం

### లారీ కింద పడి రామాజీ పేట్ వాసి దుర్మరణం

**సూర్య, రాయికల్**



ఇంటిలో పండగా ఇంటిల్లిపాది సంబరంగా గడపాలని,కలలు గన్న కన్న తండ్రి..తన కన్న బిడ్డ కోసం,ఆప్యాయంగా తాత అని పలకరించే తన మనవరాళ్ళ కోసం పరితపించి,ఇంటిలో పండగా కోసం తీసుకు రావడానికి వెళ్ళిన వ్యక్తిని,విధి లారీ రూపం లో కబళించిన విషాద సంఘటన రాయికల్ పట్టణం లో రాత్రి చోటు చేసుకుంది.గ్రామస్తుల,పోలీసుల వివరాల ప్రకారం రామాజీ పేట్ గ్రామానికి చెందిన ద్యాగ లచ్చన్న(55) తన ఇంట్లో ఆదివారం జరుపుకొనే పండగ నిమిత్తం,తన పెద్ద కూతురు రజిత ను తీసుకు రావడానికి శనివారం సాయంత్రం ఇటిక్యాల గ్రామానికి వెళ్ళాడు.తన కూతురు తో సహా వారి పిల్లల్ని ద్విచక్ర వాహనంపై తీసుకొని వస్తుండగా, రాత్రి రాయికల్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్ శివారు లో ద్వి చక్ర వాహనం అదుపు తప్పి, ఎదురుగా వస్తున్న లారీ కింద పడ్డాడు.తలపై నుంచి లారీ టైరు వెళ్లడంతో సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.ద్వి చక్ర వాహనం పై వస్తున్న మృతుడి కూతురు,పిల్లలు రోడ్డు కి ఇవతలి పక్కన పడడం తో మృత్యువు నుండి బయట పడ్డారు.కాగ మృతునికి భార్య,ఇద్దరు కూతుర్లు వున్నారు.పండగా సమయాన ఇంటి పెద్ద ను విధి లారీ రూపంలో కబళించడం తో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు.పండగ పూట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా సంఘటన స్థలానికి రాయికల్ ఎస్సై అజయ్ చేరుకొని వివరాలు సేకరించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## మంత్రి పొన్నంకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలానికి వచ్చిన సందర్భంగా చిగురు మామిడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. హుస్నాబాద్ శాసనసభ్యునిగా ఎన్నికై మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మొదటిసారిగా చిగురుమామిడి మండలానికి వచ్చిన సందర్భంగా వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. సుందరగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. తన విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మిత్రపక్ష నాయకులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వములో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన జరుగుతుందన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,మాజీ ఎంపీటీసీ ఓరుగంటి భారతీదేవి,అకుల మల్లికార్జున్, ఎనగందుల శివ కూమార్,పైడిపల్లి అంజయ్య, గందె రాజయ్య,మాహిళ నాయకురాలు వంతడ్పుల శిరోమణి,శ్రీమూర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యనారాయణకు ఘన స్వాగతం

**సూర్య, హుజురాబాద్**

మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హుజురాబాద్ కు శనివారం వచ్చిన సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అయిన తర్వాత హుజురాబాద్ కు వచ్చిన సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పుష్పలత, సొల్లు సునీత, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతలపై దృష్టి సారించండి -ఆర్జీ-1 ఏరియా జిఎం చింతల శ్రీనివాసు

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఇక్కడి సంస్థకు చెందిన రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ కార్యాలయం, పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఏరియా జిఎం చింతల శ్రీనివాసు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం జిఎం సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి బెలూన్ లను గాలిలోకి ఎగురవేశారు. అనంతరం వివిధ డిపార్ట్ మెంట్లు, సేవా సమితి సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్ళను, ఫుడ్ కోర్టులను ఆయన ప్రారంభించారు. తదుపరి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిఎం చింతల శ్రీనివాసు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ మనుగడ, భవిష్యత్తు దృష్ట్యా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలపై అధికారి నుండి క్రింది స్థాయి ఉద్యోగి వరకు దృష్టి సారించాలని కోరారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయాలని, ప్రమాదాలు లేని సింగరేణిగా తీర్చిదిద్ది, తెలంగాణ రాష్ట్రంలోనే సింగరేణి సంస్థ అగ్రగామి ప్రభుత్వ సంస్థగా ఉండాలని ఆకాంక్షించారు. బొగ్గు ఉత్పత్తిలో ఆర్జీ-1



ఏరియా మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడంలో అందరి సమిష్టి కృషి ఉందని, భవిష్యత్తులో కూడా నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను అధిగమించాలని కోరారు. అనంతరం సాయంత్రం జరిగిన కార్యక్రమాల్లో ఉత్తమ కార్మికులను సన్మానించడంతోపాటు, సంస్థ ఉద్యోగులు, వారి కుటుంబాల ఆహ్లాదం కోసం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎం, సాంబయ్య, క్వాలిటీ జిఎం కే.వి.రావు, ఎస్.ఓ.టు జిఎం



ఎం.రామ్ మోహన్, ఏజీఎం (పర్సనల్) లక్ష్మి నారాయణ, ఏజీఎం (ఈఅండ్ఎం) రాంమూర్తి, పిఒ చంద్ర శేఖర్, ఏజీఎం (ఐఈడి) ఆంజనేయులు, డీజీఎం (ఫైనాన్స్) ఎస్.ధనలక్ష్మి బాయి, డీజీఎం(సివిల్) నాగేశ్వర్ రావు, డివైసిఎంఒ కిరణ్ రాజ్ కుమార్, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఏరియా వర్క్ షాప్ డీజీఎం మదన్ మోహన్, బాల సుబ్రమణ్యం, అబిలాష్, పర్చేస్ అధికారి శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, పర్సనల్ మేనేజర్ కిరణ్ కుమార్, సీనియర్ పిఒ లు బంగారు సారంగ పాణి, శ్రావణ్, నరేన్ చక్రవర్తి తదితరులతో పాటు అన్ని బొగ్గు గనుల, డిపార్ట్ మెంట్ల ఉన్నతాధికారులు, మేనేజర్లు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన దాతలు

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములోని పునర్నిర్మాణం జరుగుచున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయమునకు కొడిమ్యాల గ్రామానికి చెందిన వీరబత్తిని చంద్రశేఖర్ - సంధ్య సంతానం వీరబత్తిని శాన్విక, శ్రేయాన్ తల్లిదండ్రులు: వరలక్ష్మి - కీ.శే.వీరబత్తిని గంగాధర్ ల కుటుంబం మహారాజ పోషకులుగా 1,11,11౧00 రూపాయలు విరాళంగా అందజేశారు. ధనరూపేనా సహకరించిన దాతలకు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారి తీర్థ ప్రసాదములు అందించి మంగళ శాసనములు తెలియజేసెను.ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతల కుటుంబానికి గ్రామస్తుల తరుపున, భక్తుల తరుపున, నిర్మాణ కమిటీ తరుపున ప్రత్యేక దన్యవదాములు తెలియజేసినారు.

## ఘనంగా పివి వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

మాజీ ప్రధాని స్వర్గీయ పివి నరసింహారావు 19వ వర్ధంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కష్టకాలంలో దేశ ప్రతిష్టను ఇముడింప చేసిన గొప్ప మేధావి పివి నరసింహారావు అని అన్నారు. హుజురాబాద్ ను పివి జిల్లాగా ప్రకటించాలని నినాదాలు చేశారు. నేటి నాయకులకు స్ఫూర్తి ప్రధాత, మార్గ దర్శిగా పివి ని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బత్తుల మనోజ్, ఉపాధ్యక్షులు డా. రామలింగా రెడ్డి, తూము వెంకట రెడ్డి, వైద్యులు టి. విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి టి. మాధవ రావు, ముక్కెర కన్నయ్య, రావుల తిరుపతి రెడ్డి, రిటైర్డ్ టీచర్ సదానందం, మాజీ సర్పంచ్ పంజాల సుధాకర్, ఎన్ఆర్ఐ ఏ. రణదేవ్ రెడ్డి, సాగి శివ ప్రసాద్ రావు, రామచంద్రం, వినోద్ లు పాల్గొన్నారు.

### కిట్స్ కళాశాలలో....

మాజీ ప్రధాని స్వర్గీయ పివి నరసింహారావు వర్ధంతి వేడుకలు సింగపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, రిజిస్టర్ వెంకటయ్య, కొమురయ్య, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు క్రిస్మస్ సంబరాలు

**సూర్య పెద్దపల్లి**



ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పెద్దపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ క్రిస్మస్ కేకును కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ప కౌన్సిలర్స నూగిళ్ల మల్లయ్య, భూత గడ్డ సంపత్ తాడూరి పుష్పకళా శ్రీమాన్ నేతృత్వంలో క్రిస్మస్ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ పురపాలక ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు పెద్దపల్లి పట్టణాన్ని ప్రజలు స్వచ్ఛత వైపు మళ్ళించాలని ఆయన కోరారు

**ప్రపంచ శాంతి దూత యేసు క్రీస్తు...**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాడూరు శ్రీమాన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం ప్రపంచ శాంతి సందేశం అని ఉద్ఘాటించారు శాంతి, ప్రేమ, సౌభ్రాతత్వం తన బోధనల ద్వారా ఏసుక్రీస్తు ప్రపంచ శాంతి దూతగా మారాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం మేనేజరశివప్రసాద్ తో పాటు నవీన్ సంతోష, రాధా, నరేష్, మహేందర్, శేఖర్ అజయ్, సుజాత, రాణి, సమత, లావణ్యలు ఉన్నారు.

## ఆడపిల్లలు స్వయం సంరక్షణ విద్య నేర్చుకోవాలి.

**సూర్య పెద్దపల్లి**



ఆడపిల్లలు ఆత్మరక్షణ కోసం స్వయం సంరక్షణ విద్య నేర్చుకోవాలని మహిళా సాధికారిత కేంద్రం కో ఆర్డినేటర్ దయ అరుణ, ఫైనాన్షియల్ లిటరసీ సంధ్య తెలిపారు. మహిళ సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలో ప్రధానమంత్రి కౌశల్ కేంద్రంలోని విద్యార్థులకు శనివారం అవగాహణ కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పడావొ యొక్క ముఖ్య ఉద్దేశం, లింగ వివక్షత, బృణ హత్యలు, బాల్య వివాహాలు, హెల్ప్ లైన్ నంబర్స్ 181, 100, 1098, 14567, 155209 పోషక ఆహార విలువలు, సఖి సేవలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ పల్లికొండ నరేష్, ఎం.సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయోధ్య రామాలయ అక్షింతల ఊరేగింపు

**సూర్య హుజురాబాద్**

అయోధ్య రామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవ సందర్భంగా రామాలయ అక్షింతల ఊరేగింపు శనివారం హుజూరాబాద్ పట్టణంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ రామ భక్తులు అయ్యప్ప స్వాములు స్వామి వారి విగ్రహాలు పల్లకిలో ఊరేగింపుగా అక్షింతలను తీసుకుని రామాలయంలో భద్రపరిచారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక సుధాకర్ రావు ఐలయ్య దేవేందర్రావు రాజు శశిధర్ విద్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**సూర్య చందుర్తి**



గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి(డిసెంబర్ 22) పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ ప్రత్యేక సంఖ్య అయిన 1729 ఆకారంలో విద్యార్థులను కూర్చోబెట్టి ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తిపాక నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిల్లలు గణితం పై పట్టు సాధించాలని, ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో గణితం ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు.ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆశించారు.అలాగే పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులు శాంటా క్లాస్ వేషధారణతో పాటు వివిధ వేషాధారణలో వచ్చి అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## గల్ఫ్ కార్మికులకు సంక్షేమ పథకాన్ని అమలు చేయాలి

### - గల్ఫ్ సంఘాల నాయకులతో ప్రభుత్వం చర్చించాలి
### - గల్ఫ్ సంఘాల ప్రతినిధుల డిమాండ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ ప్రకారం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం త్వరగా చర్యలు చేపట్టాలని టిపిసిసి గల్ఫ్ ఎన్నారై కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి బృందం శనివారం హైదరాబాద్ లో టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్ ను కలిసి చర్చించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలతో, గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ బృందంలో మంద భీంరెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, బైర దేవ్ యాదవ్, తేలు బాషా, మాదం వినోద్, రంజిత్ ఉన్నారు

## మోడల్ స్కూల్ విద్యార్థుల గ్రంధాలయ సందర్శన

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల చెందిన విద్యార్థులు శనివారం కొడిమ్యాల మండల కేంద్రంలోని శాఖ గ్రంధాలయం ను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంధాలయం నిర్వాహకులు స్వామి శాఖ గ్రంధాలయం లోని వసతుల గురించి పుస్తకముల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రంధాలయం లో సభ్యత్వం, పని వేళలు, లభించు గ్రంధములు , వంటి పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. గ్రంథాలయంలోని పుస్తకం లతో విజ్ఞానం సంపాదించవచ్చని సమాజంలోని వ్యవస్థలను విద్యార్థి దశ నుండి ఒక్కొక్కటి ప్రత్యక్షంగా పరిశీలించి విజ్ఞానం సంపాదించవచ్చని ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి లావణ్య ఉపాధ్యాయులు సత్యానందం, అనూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**

జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని సుద్దాల గ్రామంలో రైతులు, విద్యార్థులతో కలిసి వరి పొలంలో నాటు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. జాతీయ రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని అన్నధాతలతో కలిసి నాట్లు వేసారు. ఈ సందర్భంగా రైతు సోదరులకు ఎమ్మెల్యే విజయ రమణారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాష్ రావు, కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, చిలుక సతీష్ , అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్, రైతులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.



# 100 మిలియన్ టన్నుల బొగ్గు సాధించే దిశగా సింగరేణి సంస్థ

## -అట్టహాసంగా సింగరేణి డే వేడుకలు -జీఎంలు సుధాకర్ రావు, వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

100 మిలియన్ టన్నుల బొగ్గు సాధించే దిశగా సింగరేణి సంస్థ పనిచేస్తుందని ఆర్జీ-3, ఏపిఎ జిఎంలు నరేంద్ర సుధాకరరావు, కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. 134వ సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సింగరేణి పతాకాన్ని ఎపిఎ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. తదనంతరం రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు ముఖ్య అతిథిగా పాల్గొని సింగరేణి పతాకావిష్కరణ గావించారు. అనంతరం అర్జీ-3 %డ% ఏపీఏ ఏరియాల వివిధ గనుల, విభాగాల వారిచే ఏర్పాటు చేసినటువంటి స్టాల్స్ ను ప్రారంభించి, తిలకించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులచే జ్యోతి ప్రజ్వలన, కేక్ కటింగ్, ఉత్తమ ఉద్యోగుల సన్మానం, వివిధ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేయడం,



పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఉత్తమ అధికారులుగా ఎంపికైన ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ పోతరాజు మహేష్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇనుగాల లక్ష్మీనారాయణ, ఉత్తమ ఉద్యోగులు గా ఎంపికైన గుడెల్లి శివకృష్ణ(అడ్రియాల), మాడుగుల ప్రభాకర్(ఆర్జీ-3) లను జిఎంలు ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను ను అందచేశారు. ఈ సందర్భంగా జీఎంలు మాట్లాడుతూ 134 సంవత్సరాలలో సింగరేణి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నేడు విజయవంతంగా 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించే దిశగా సాగుతుంది. కష్టాలలో ఉన్నప్పుడు సింగరేణీయులంతా టీమ్ వర్క్ తో పని చేసి సంస్థను కాపాడుకున్నారు. ఈ రోజు బొగ్గు మాత్రమే కాక థర్మల్ మరియు సౌర విద్యుత్ ఉత్పత్తిలో కూడా విజయం సాధించింది. తన బాగుతో పాటు ఉద్యోగుల మరియు పరిసర గ్రామ ప్రజల అభివృద్ధిలో సింగరేణి ముందు నిలిచి మారుమూల ప్రాంతాలను నేడు మేటి పట్టణాలుగా తీర్చిదిద్దింది. అందువలన ప్రజలు సింగరేణిని స్వాగతించి సహకరించవలసి ఉంది అని అన్నారు. అందరకీ సింగరేణి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి సుధాకర రావు, ఏపీఏ జీఎం సతీమణి కే.విజయలక్ష్మీ వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్లు పి. ఎలిషా, సీతారామం, ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి,ఫైనాన్స్ ఏజీఎం పీ.శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారులు ఎన్.రాధాకృష్ణ, కే.నాగేశ్వర్ రావు, కే.రాజేందర్ , పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి లతో పాటు వివిధ విభాగాల అధిపతులు,అధికారులు, సేవా సభ్యులు, ఉద్యోగులు, పరిసర ప్రాంతాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హిందువులు పవిత్రంగా భావించే ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలను శనివారం తెల్లవారుజామున వైష్ణవ దేవాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైష్ణవ దేవాలయాలను ధర్మకర్తలు సర్వాంగ సుందరంగా అలంకరింప చేశారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించి ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కలిగించారు. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వర్గ లోకానికి వెళ్తామనే భావనతో భక్తులు దర్శనం కోసం బారులు తీరారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారిని పల్లకిలో దేవాలయం చుట్టూ ఊరేగింపు చేశారు. హుజురాబాద్ పట్టణంలోని రామాలయం, కేసి క్యాంప్ లోని వెంకటేశ్వర ఆలయం, సింగాపూర్ లోని వెంకటేశ్వర ఆలయాలలో వేద పండితులు శ్రీధర్ ఆచార్యులు, నందకిషోరాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ముక్కోటి ఏకాదశి ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు.

## శంకరపట్నం మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఎన్నిక

**సూర్య, శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్ ఆదేశాలతో ఎన్నికల నిర్వహణ పర్యవేక్షకులు బి. జ్యోతి రవీందర్ శనివారం శంకరపట్నం మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల రేషన్ డీలర్లు కలిసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా తాడికల్ డీలర్ మొలుగూరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా జె. భూమయ్య, ఉపాధ్యక్షులుగా పంజాల పరుశరాములు, ఎం. మైపాల్ రెడ్డి లు, ఎస్. కోమల, కోశాధికారిగా జి. పద్మ, సహాయ కార్యదర్శులుగా బి. రమాదేవి, కె. విజయ, శ్రీ వేద, రాజు, ప్రచార కార్యదర్శిగా వై. శోభ, కార్యనిర్వాహక సభ్యులుగా జె. రాజు, టి. అంజలి, డి. ప్రేమలత, ఎస్. శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల పర్యవేక్షకులు బి. జ్యోతి, రవీందర్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి, ఎన్నికైన వారందరికీ స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు.

## గుడేటి రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,రాయికల్**



మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గుడేటి రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా గడ్డం అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు బద్దం రాము,క్యాషియర్ గా ఏలేటి రవి,కార్యదర్శిగా ఏలేటి నరసింహ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గడ్డం అంజిరెడ్డి మాట్లాడుతూ సంఘానికి నావంతుగా కృషి చేస్తానని అన్నారు.ఇట్టి కార్యక్రమం లో గుడేటి రెడ్డి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు బెడ్ సీట్ల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి సహకారంతో ప్రతిభ హెూమ్స్ అండ్ కన్స్ట్రక్షన్ వారుపాల ప్రవీణ్ ఆధ్వర్యంలో చలికాలంలో ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డిలిగారి చేతుల మీదుగా బెడ్ సీట్లను అందజేయడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ చలికాలంలో ఇబ్బంది పడుతున్న పేదలకు బెడ్ షీట్లు ఇచ్చినందుకు వారిని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడానికి ఎల్లవేళలా మా సహకారం ఉంటుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేముల కనకయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,బొడ్డు వినయ్ ,మేకల మారుతి,ఆరేపల్లి అభిలాష్, సాయిరాజ్,ప్రవీణ్,తోట్ల సాగర్,గిరవేణి రాములు పాల్గొన్నారు.

## పంచవర్ష ప్రణాళికల సృష్టికర్త పివి నరసింహారావు

**- జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**

**04 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు హాజరై పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ తొమ్మిదవ ప్రధానమంత్రిగా బహుభాషా కోవిదుడిగా పేరుగాంచిన పీవీ నరసింహారావు ఆర్థిక వేత్తగా పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టి బంగారాన్ని తాకట్టు పెట్టుకునే పరిస్థితిలో ఉన్న ఈ దేశాన్ని నేడు భారీ పరిశ్రమల స్థాపనకు కేంద్రంగా తీసుకువచ్చిన నాయకుడు, భూ సంస్కరణలు తీసుకువచ్చి దేశంలోని ప్రతి పేదవాడికి ఇల్లు కల్పించిన వ్యక్తిగా పీవీ మన కరీంనగర్ జిల్లా వాసి కావడం మనందరికీ గర్వకారణమని, వారి ఆశయ సాధన కోసం వారి ఆకాంక్షలు ఫలించే దిశగా మనమంతా కృషి చేయాలని భావితరాల వారు పివి ఖ్యాతిని కొనియాడే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు వెన్న రాజమల్లయ్య, జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులు మడుపు మోహన్, నాయకులు కుర్ర పోచయ్య, ధన సింగ్, వంగల విద్యాసాగర్, ముస్తాక్ అహ్మద్, రజిత రెడ్డి, మొహమ్మద్ షబానా, జ్యోతి మహాలక్ష్మి పోరండ్ల రమేష్, మాదాసు శ్రీనివాస్ పడి శెట్టి భూమయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి మామిడి సత్యనారాయణ రెడ్డి, దుర్గం అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ముక్కోటి ఏకాదశి సందర్భంగా అపర భద్రాద్రిలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపిపి

**సూర్య, ఇల్లందకుంట**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం ఇల్లందకుంట మండల ఎంపీపీ పావని వెంకటేష్ దంపతులు శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మహా పర్వదినాన స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషాన్ని మానసిక ప్రశాంతతను ఇచ్చిందని, మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో తులతూగుతూ ఉండాలని ఆ దేవుడిని కోరుకున్నానని అన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## గొల్ల కాపర్ల సంఘం అధ్యక్షులుగా ఆర్ తిరుపతి

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని బూజునూర్ గొల్ల కాపర్ల సంఘం అధ్యక్షులుగా ఆరే తిరుపతి ఎన్నిక కాబడ్డారు. ఉపాధ్యక్షులుగా రాసా సరోజన, ప్రధాన కార్యదర్శిగా జంగా అనిల్ లను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం అధ్యక్షులు ఆరె తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు వారికి కృతజ్ఞత తెలియజేస్తూ గొల్ల కాపర్ల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రైతుల ద్వారానే ప్రజలకు బ్రతుకు భరోసా.

**సూర్య,రాయికల్**



జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా 4 వార్డ్ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రాయికల్ శివాజీ విగ్రహం వద్ద అలాగే మండలంలోని ఆలూరు గ్రామంలో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రైతులను ఘనంగా సన్మానించారు.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ద్వారానే ప్రజలకు బ్రతుకు భరోసా ఉంటుందని,రైతు పంట పండించనిదే మానవాళి మనుగడ కొనసాగదని ఆయన అన్నారు.చెమటోడ్చి పంట పండించే రైతన్నకు ప్రతి ఒక్కరు రుణపడి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ జిల్లా ఉపా అధ్యక్షులు మెక్కొండ రాంరెడ్డి, రైతు నాయకులు సూతరి తిరుపతి,నీలి తిరుపతి,మల్లా రెడ్డి నారాయణ,రవీందర్ రెడ్డి,సురేష్,సంజీవ్ రెడ్డి,రంజిత్,రామ్మూర్తి, మహేందర్,హుస్సేన్, కడతాల లక్ష్మినారాయణ మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బకాయిల వసూలు పెంచాలి

**- ఎస్ ఇ గంగాధర్**

**సూర్య హుజూరాబాద్**



చాలాకాలంగా వసూలు కాకుండా ఉన్న విద్యుత్ బకాయిల ను అధికారులు వసూలు చేయాలని ట్రాన్స్కో ఎస్ ఈ గంగాధర్ అన్నారు శనివారం హుజూరాబాద్ పట్టణంలో ఆయన విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు అంతకుముందు హుజూరాబాద్ మండలంలోని పెద్ద పాపయ్యపల్లి కందు గుల గ్రామాలలోని సబ్ స్టేషన్ లను సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ కలెక్షన్లు పెంచడంలో అధికారులు సిబ్బంది శ్రద్ధ వహించాలన్నారు ముఖ్యంగా వ్యవసాయ సంబంధ బిల్లుల బకాయిలు వేగం పెంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో డి లక్ష్మారెడ్డి చంద్రమౌళి రామ్ చందర్ శ్రీనివాస్ ఏఈలు వీరాచారి సంపత్ రెడ్డి శ్రీనివాస్ త్రిమూర్తి పలువురు అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో ప్రభుత్వ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ప్రభుత్వం సర్వమతాలను సమానంగా చూస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు క్రిస్మస్ సందేశాలను వివరించారు. పలువురు క్రిస్మస్ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యం రాజు, కుమారస్వామి, ముక్క రమేష్, మంద ఉమాదేవి, మారేపల్లి సుశీల, కల్లేపల్లి రమాదేవి, ఉజ్మ నూరిన్, కేశిరెడ్డి లావణ్య, డిప్యూటీ తహశీల్దార్, పాస్టర్ నవీన్, సతీష్, రవీందర్, రంజిత్, సతీష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.